WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, అక్టోబర్ 4, 2024 | సంపుటి - 21 | సంచిక 17 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




### సంక్షేమ పథకాల కోసమే

## డిజిటల్ కార్డులు

- అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
- సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్ 2లో..

సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి ప్రారంభించారు.

### మూసీ బాధితుల కోసం

# 500 కోట్లు ఇవ్వండి

### 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా

### మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే

### బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్

- పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరోటి లేదు
- తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే

**జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీశ్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు.**

**హైదరాబాద్, అక్టోబర్3(నినాదం):**

హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



2లో..



## చిత్రసీమలో చిచ్చు రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

- పరిస్థితి విషమించకుండా రంగంలోకి దిగిన పిసిసి చీఫ్
- కొండా సురేఖతో క్షమాపణ చెప్పించిన మహేశ్ కుమార్
- ఇంతటితో వివాదానికి తెరవేద్దామని ప్రకటన

**హైదరాబాద్, నినాదం:**

తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్ట్రీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. 4లో..

### కొండా సురేఖపై క్రిమినల్

## చర్యలు తీసుకోండి

2లో..

### నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నాగార్జున





## కూల్చివేతలకు అధికారులు

# తాత్కాలిక బ్రేక్

### ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్ 3(నినాదం):**

మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ▸▸తరువాయి 2లో..



2లో..

### కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట

### ఐదురోజుల బెయిల్ మంజూరు చేసిన కోర్టు



### దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

### అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ

4లో..

### ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు

# భూమి ఇవ్వాలి

- తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్ 2లో..

**హైదరాబాద్,అక్టోబర్3(నినాదం):**

ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.



## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో..

### 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం

**హైదరాబాద్, అక్టోబర్ 3(నినాదం):**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది.




2లో..

### సుప్రీం తీర్పుకు భిన్నంగా

## రేవంత్ వైఖరి

### డిఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్

### 9న నిరసనలకు మందకృష్ణ పిలుపు

**హైదరాబాద్, నినాదం:**

సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు.

### 15 శాతం గ్రోత్ రేట్

## లక్ష్యంగా పనిచేయాలి

### గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు

### ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి

### జీఎస్డీపీపై సచివాలయంలో చంద్రబాబు నాయుడు సమీక్ష






## కూల్చివేతలకు అధికారులు తాత్కాలిక బ్రేక్

వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. ఇందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై ఖీ:`చీ (ఖీతిల।సశి।ట ఇలీబిస।ప।) అని రాశారు. అయితే పలు ప్రాంతాల్లో మార్క్ సర్వే చేసిన అధికారులు స్థానికులు అడ్డుకున్నారు. అధికారులపై తిరగబడ్డారు. దీంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు పోలీసు బందో బస్తు నడుమ మార్క సర్వేను అధికారులు కొనసాగించారు.

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల

## కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

హైదరాబాద్,అక్టోబర్3(నినాదం):

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండిరచారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట

**ఐదురోజుల బెయిల్ మంజూరు చేసిన కోర్టు**

హైదరాబాద్,అక్టోబర్3:

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని.. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు నిన్న (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు సేకరించారు.

రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

హైదరాబాద్, నినాదం:

సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు.



# మూసీ బాధితుల కోసం 500 కోట్లు ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి**

కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచి భవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరి కొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి

**అమరావతి:**

ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై సచివాయలంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. నేడు ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని



అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 2014`15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా.....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి

**సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్**

**48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ**

**రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు**

**సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్‌కు కట్టడి**

**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్**



హైదరాబాద్:

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత సీజన్ లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ఉప ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల నుంచి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లయిస్ ఎండీ డీఎస్ చౌహాన్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పినట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా.. ఎక్కడైనా కొనుగోలు కేంద్రం అవసరమని కలెక్టర్లు భావిస్తే అక్కడ కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని సీఎం చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పుడు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని అన్నారు. సన్నవడ్ల సేకరణకు వీలుగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలు, లేదా కొనుగోలు

కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. న్న వడ్లు కొనేటప్పుడు నిర్దేశిరచిన ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అధికారులను అప్రమత్తం చేశారు. సన్న రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. సన్న వడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్మాల్ జరిగే ప్రమాదముందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అటువంటి తప్పులు, అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచులపైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలని సూచించారు. దీంతో ఏ తప్పు జరిగినా, ఏ దశలో గోల్ మాల్ జరిగినా ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందని చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని మార్గాల్లోనూ పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు

,తరుగు, తేమ పేరు తో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని సీఎం చెప్పారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురి కాకూడదని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. న్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు, టార్ఫాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే తరలించేందుకు తగిన రవాణా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి గంటకోసారి కొనుగోలు కేంద్రాలకు వాతావరణ శాఖ సూచనలను చేరవేయాలని, దానికి అనుగుణంగా కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు.

కలెక్టర్లు తమ జిల్లాలో జరుగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ప్రతి రోజు ఉదయం నేరుగా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. పాత పది జిల్లాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలుంటే ఏ రోజు కారోజు పరిష్కరించాలని, సివిల్ సప్లయిస్ విభాగంలో 24చీ7 కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగు చేసిన విస్తీర్ణంలో 58 శాతం సన్న రకాలు సాగయ్యాయి. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల దిగుబడి మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వంద శాతం సన్న వడ్లు పండిరచే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్లో డిమాండ్ లేదని, ఎఫ్సీఐ వద్ద కూడా భారీగా నిల్వలున్నాయని, అందుకే సన్న రకపు వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. వచ్చే జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. సారి దిగుబడి అయ్యే 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో ట్రేడర్లు, మిల్లర్లు, కొనుగోలు చేసే ధాన్యం, రైతులు తమ అవసరాలకు ఉంచుకునే నిల్వలు పక్కనపెడితే.. 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశారు. అందులో 44 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉంటాయని చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చే విషయంలోనూ కలెక్టర్లు నిబంధనలను పాటించాలని చెప్పారు. గతంలో వరుసగా బకాయి పడ్డ డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇవ్వొద్దని చెప్పారు. మిగతా మిల్లర్లకు కూడా బ్యాంకు గ్యారంటీ తీసుకొని ధాన్యం ఇవ్వాలని సూచించారు. న్ని జిల్లాల్లో డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనను 5వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. మొత్తం 11062 మంది ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగలోపు నియామక పత్రాలను అందిస్తామని ప్రకటించారు. అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు సీఎంకు వివరించారు.

సంపాదకీయం

## మహానగరంలో
# మాయగాళ్లు !

అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ ప్రభ మసక బారుతోంది. ఉన్నన గరంలో కనీస వసతులు, మంచినీటి సమస్య తీరడం లేదు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్న పాలకుల హామీలు నెరవేరడంలేదు. ప్రధానంగా డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నాయి. నగరం చారిత్రకంగా ఎంతో భాసిల్లింది. ఇక్కడ తరతమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగానే ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. హైదరాబాద్‌కు మరింత శోభ తెస్తామని, సమస్యలు లేకుండా చేస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేపదే ప్రకటించినా అడుగు పడలేదు. ఇష్టం వచ్చినట్లుగా లేఔట్లు వేసి, చెరువులను కబ్జాచేసిన పాపానికి ఫలితం అనుబస్తున్నాం. గతంలోనే సిఎం కెసిఆర్ కఠిన నిర్ణయం మేరకు ఆక్రమణల తొలగించి,నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది వుంటే ప్రజలు జేజేలు పలికేవారు. ప్రజలు ట్రాఫిక్ కష్టాలు పడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. నగరంలో అడ్డదిడ్డంగా కట్టడాలకు, ఆక్రమణలకు, నాలాలను ఆక్రమణలకు బాధ్యులైన గత అధికారులు, బిల్డర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకుంటే కొంత భయం ఉండేది. ఇష్టారాజ్యంగా కట్టడాలు వెలిసినా పట్టించుకోలేదు. కెసిఆర్ పగ్గాలుచేపట్టిన తొలినాళ్లలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలు, ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలపై సిఎం కెసిఆర్ ఘాటుగా స్పందించి నగరాన్ని నవీకరిస్తామన్న హామీలు గుప్పించారు. కనీసం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా సక్రమంగా సాగలేదు. పదేళ్లలో నగరాభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చిత్తశుద్ధిని ప్రకటించలేదు. చెత్త ఎత్తిపోతలకు డబ్బులు పంచి అదే స్వచ్ఛభారత్ అన్న చందంగా ప్రచారం చేసుకుంది. మున్సిపల్ శాఖ మంత్రిగా కెటిఆర్ బాధ్యతలు నిర్వహించినా నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం దక్కలేదు. చలీకా నామ్ గాడీ అన్నచందంగా హైదరాబాద్ సమస్యలను మోస్తూ ముందుకు సాగుతున్నది. ఇక్కడి ప్రజలు కూడా కష్టాలకు అలవాటు పడ్డారు. జిహెచ్ఎంసిలో వందసీట్లు గెల్చుకున్నామని జబ్బలు చరిచిన బిఆర్ఎస్ పార్టీ వారు ఏం చేశారని వెనక్కి తిరిగి చూస్తే ఏమీలేదని కళ్లకు కనిపిస్తుంది. కేవలం ఓట్లు..సీట్లు తప్ప నగర అభివృద్ధి ప్రణాళిక అన్నది లేకుండా పోయింది. అయితే రియల్టర్ల పాపానికి ప్రజలు బలవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడ్డా భారీ వర్షాల దెబ్బకుచెన్నై, ముంబయి, ఢిల్లీ వంటి మహా నగరాలు కుదేలయ్యాయని మాత్రమే విన్నాం. నాలుగేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు వర్ష నీటి ప్రవాహాలకు నాలాలెన్నో పొంగాయి. అవన్నీ అక్రమ నిర్మాణాల బారిన పడడంతో రాజధాని నీటమునగడానికి కారణభూతమైంది. అందుకే హైదరాబాద్‌లో గుర్తించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం, నాలాల ఆక్రమణలను తొలగించడం కోసం నాటి సిఎం కెసిఆర్ గతంలో ఆర్భాట ప్రకటనలు చేసినా... అవి అక్కడితోనే ఆగిపోయాయి. తీసుకున్న నిర్ణయాలు పక్కాగా అమలు కావడానికి చిత్తశుద్ధి ప్రకటించలేదు. హైదరాబాద్‌ను ఓ రకంగా గూండాలు ఆక్రమించుకుని తమ రియల్ వ్యాపారంతో సర్వనాశనం చేశారు. ఇక్కడి భూములను ఆక్రమించుకుని అడ్డదిడ్డంగా ఇళ్లు కట్టి సొమ్ము చేసుకున్నారు. హైటెక్ సిటీ ఎంత డొల్లగా నిర్మితమయ్యిందో డ్రైనేజీ వ్యవస్థను చూస్తే అర్థం అవుతుంది. రాజకీయ నాయకుల ఆక్రమణల వల్లనే ఇవాళ నగరం అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఇంకా అక్రమ కట్టడాలు, చెరువుల ఆక్రమణలు కనిపిస్తున్నా కఠిన చర్యలకు ఉపక్రమించిన దాఖలాలు లేవు. అడపాదడపా కొన్నిచోట్ల ఆక్రమణ కూల్చివేత తప్ప చేసిందేమీ లేదు. ఇంకా అక్కడక్కడా చెరువులను ఆక్రమిస్తూనే ఉన్నారు. గతంలో బండారి లే అవుట్‌లో వర్షాలకు ప్రజలు ఎంతగా ఇబ్బందులు పడ్డారో గమనించాం. తాజాగా మూసీ సుందరకీరణ కావచ్చు...ఆక్రమణల కూల్చివేతలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే ఇది సామాన్యులకు పెద్ద దెబ్బగా మారింది. ఏళ్ల నుంచి మూసీ పరివాహకంలో వీరంతా సెటిల్ అయ్యారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలకు పూనుకుంటారని భావించినా చిత్తశుద్ధి కానరాలేదు. అంతెందుకు నటుడు నాగార్జు ఎన్ కన్వెన్షన్ విషయంలో ఏం జరిగింది.? ఎందుకు ఆ విషయాన్ని దాచేశారు. ఆక్రమణలను ఎందుకు తొలగించలేదు. ఈ ఒక్క విషయం చాలు.. నేతల కక్కుర్తి ఏరకంగా ఉందో చెప్పడానికి.. కఠినంగా వ్యవహరించి ఉంటే పాలకుల పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేది. కిర్లోస్కర్ కమిటీ నివేదిక ప్రకారం 390 కి.మీ. నాలాలుంటే, మూసీకి దారితీసే 170 నాలాలపై నూరు శాతం అక్రమ నిర్మాణాలున్నాయని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా చెప్పారు. వాటన్నింటినీ తొలగిస్తామన్న కేసీఆర్, ఇక ముందూ అక్రమ నిర్మాణాల్ని ఉపేక్షించేది లేదన్నారు. కానీ తొమ్మిదనరేళ్లలో అలాంటి పని చేయలేక పోయారు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తానంటే విమర్శలకు దిగుతున్నారు. రాజధానిలో 165 చెరువులు అసలు కనిపించడమే లేదని రెవిన్యూ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘించిన మహానగర పాలక సంస్థ అధికారులు బిల్డర్లతో లాలూచీపడి అక్రమ నిర్మాణాలకు కారణభూతులయ్యారు. అనుమతులు ఇచ్చిన అధికారుల్ని, సంపాదించిన బిల్డర్లను వదిలేసి, జీవితకాల కష్టార్జితాన్ని ధారపోసి ఇళ్లు కొనుక్కొన్న వారిని రోడ్డున పడేస్తున్నారు. ఇకపోతే మిషన్ కాకతీయ గురించి గొప్పలు చెప్పుకుంటున్న వారు నగరంలో,శివార్లలో కనీసం ఒక్క చెరువును అయినా ఎందుకు బాగు చేయలేదు. అక్రమ కట్టడాల తొలగింపులో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా రెండు పడక గదుల ఇళ్లను కట్టిస్తామన్న సర్కారు, ముందువారికి ఆవాసాలు చూపించాకే వాళ్లను ఖాళీ చేయించాలి. అసాధారణ వర్షాలు వచ్చినప్పుడు సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడైతే నాలాలను అక్రమంగా ఆక్రమంచు కున్నారో అక్కడే నీట మునుగుతున్నాయి. హైదరాబాద్‌లో ఈ దుస్థితికి గత ప్రభుత్వాలే కారణం. దీనిని చక్కదిద్దేందుకు చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. నిర్వాసితులకు ముందుగా పక్కాగా ఇళ్లు, నష్టపరిహారం చెల్లించాలి. అప్పుడే కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రజలు నమ్ముతారు.

## చిత్రసీమలో చిచ్చు రేపిన
## కొండా సురేఖ వ్యాఖ్యలు

– పరిస్థితి విషమించకుండా రంగంలోకి దిగిన పిసిసి చీఫ్
– కొండా సురేఖతో క్షమాపణలె చెప్పించిన మహేశ్ కుమార్
– ఇంతటితో వివాదానికి తెరవేద్దామని ప్రకటన

హైదరాబాద్, నినాదం:



తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్టీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండాసురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి పుల్‌స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా ఉంటుందన్నారు. కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు. వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి పుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

## రాజకీయాలలో వ్యక్తిగత ఆరోపణలు
# ఆక్షేపనీయం

రాజకీయంలో ఉండే మహిళలపైనే కాదు, సాధారణ మహిళలపై ట్రోలింగ్ చేయడం తప్పే. వాస్తవంగా ట్విట్టర్ (ఎక్స్)లో ఇటువంటి పోస్టులు ఎవరు పెట్టారో వారిమీద చర్యలు తీసుకోవాలి. వారు సామన్యులైనా, రాజకీయ పార్టీలకు చెందిన వారైనా సరే వదలకూడదు. అంతే తప్ప ఒకరిపై ఒకరు వ్యక్తిగత ఆరోపణలు చేసుకోగూడదు. మంత్రి సురేఖపై ఎక్స్ లో ట్రోలింగ్ చేస్తూ పెట్టిన పోస్ట్ ముమ్మాటికీ తప్పే ! అందరూ రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక రాజకీయ పార్టీలలో ఉండే వారిని ప్రజలందరూ గమనిస్తారు. వారు ఎంతో హుందాగా మాట్లాడాలి. రాను రాను రాజకీయ నాయకుల వారి హోదాను మరిచి ఆరోపణలు చేసుకుంటున్నారు. ఇది మంచిది కాదు. ఈ పోస్టును కేటిఆర్ పెట్టించారనే మంత్రి సురేఖ గారి ఆరోపణ. " మేము పెట్టించలేదు, మాకు ఆ ట్రోలింగ్ పోస్ట్ కు సంబంధం లేదని" బి.ఆర్.యస్ పార్టీ వాదన. హరీష్ గారు ఈ విధంగా ట్రోలింగ్ చేయడాన్ని ఖండించడం మంచిదే. అదే సమయంలో కేటీఆర్ గూడ ఖండిస్తే ఈ సమస్య వచ్చేదే కాదు. సరే అంత వరకూ బాగానే ఉంది. మధ్యలో సురేఖ గారు సినిమా హీరోయిన్ సమంత విషయం తేవడం చాలా తప్పు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని, చాలా మంది హీరోయిన్లు ఇబ్బందిపడ్డారని, అందు వలనే కొంత మంది హీరోయిన్లు త్వరగా పెళ్ళిచేసుకున్నారని ఆరోపించడం చాలా తప్పు. సమంత విడాకులకు కేటిఆర్ కారణమని బహిరంగంగా ఒక మంత్రి హోదాలో ఉండి ఆరోపణలు చేయడం దారుణం. సోషల్ మీడియాలో ఆమెపైన, మంత్రి సీతక్క, మేయర్ విజయ లక్ష్మి పైనా పోస్టులు పెట్టడం బాధాకరమని మంత్రి సురేఖ అనడంలో వాస్తవం ఉంది. ఆమె బాధను మనమందరం ఒప్పుకొని తీరాల్సిందే. ట్విట్టర్ లో పోస్ట్ కి ఆవిడ ఎంత బాధ పడుతున్నారో అంతే బాధ సమంతాకు కలగదా! అందులోనూ గతంలో ఆవిడ ప్రముఖ కుటుంబానికి కోడలు. వారి వారి మనసులు గాయపడవా? ఈ ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయా ? సరే ఒకవేళ ఉంటే దర్యాప్తు చేయలే తప్ప బహిరంగంగా ఇలా మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదు. వెంటనే దీనిపైన నాగార్జున ఎంతో ఆవేదనతో ఎక్స్ లో " గౌరవనీయ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్ధులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవి లో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను." పోస్ట్ చేసారు. అలాగా సమంత, నాగ చైతన్య , చాలా మంది ఈ విషయాన్ని ఖండిస్తూ ట్వీట్ చేసారు. ప్రతిపక్షం కూడా హుందాగా ఉండాలి. అధికారంలో ఉండే మంత్రిపైన, ముఖ్యమంత్రి గారి మీద నిరాధార ఆరోపణలు చేయగూడదు. ఇష్టానుసారం మాటలాడకూడదు. నాయకులుగా ఉండే వారు కొన్ని ఆదర్శాలను, సంప్రదాయాలను పాటించాలి. చట్టపరంగా సురేఖ గారి మీద ట్రోల్ చేసిన వారిని పట్టుకొని శిక్షించాలి. అటువంటప్పుడే ఇటువంటి సంఘటనలు జరగవు. చివరికి మంత్రి కొండా సురేఖ గారు ఆవిడ మాటలను వెనక్కు తీసుకొని క్షమాపణ కోరడం చాలా అభినందనీయం. ఎవరైనా రాజకీయ నాయకులు ముందు వెనుక చూడకుండా ఆరోపణలు చేయడం ఇకనైనా మానాలి. ఎదుట వారి మనసు కూడా మనలాంటిదనే విషయం గుర్తెరగాలి. సభ్య సమాజం తలదించుకునేలా ఆరోపణలు చేయకూడదు. అధికారం ఉన్నపుడు ఒకలా, లేనప్పుడు ఒకలా ప్రవర్తించగూడదు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ కూడా రాష్ట్ర అభివృద్ధికి కావల్సిన సలహాలు ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో పెట్టిన పోస్టులను ఖండించాలి. అప్పుడే అందరికీ మంచిది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారనే విషయం మరువగూడదు.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్ 8247045230**

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
### బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ
### అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ





తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారు జాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే వినాయకుని గుడి వద్ద నుంచి క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీస్వామి, అమ్మవారి యాగశాల ప్రవేశంతో ప్రత్యేక పూజలు చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు అర్చకులు. దసరా మహోత్సవాలను ఆలయ అర్చకులు, ఈవో పెద్దిరాజు దంపతులు ప్రారంభించారు. ఈరోజు సాయంత్రం శైలపుత్రిగా భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమివనున్నారు. బృంగివాహనంపై కన్నులపండువగా శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ఈరోజు నుంచి ఈ నెల 12 వరకు ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో దసరా శర్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలలో రోజుకోక అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగనుంది. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు కుంకుళ్లమ్మ దర్శనమిస్తున్నారు. ఆ దేవదేవి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు శ్రీ సువర్ణ రజిత కవచ అలంకారణలో భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలకత్తా కాళీమాతగా కొలవబడుతున్న ఈడేపల్లిలోని శ్రీ శక్తి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం శక్తి పటాల ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కలకత్తాలో మాదిరి దసరా తొమ్మిది రోజులు ఇక్కడ కూడా శక్తి పటాలు కట్టడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. కాకినాడలోని అన్నవరం దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో వెలసిన వనదుర్గ, కనక దుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవుతారంతో భక్తులకు అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. విజయవాడ, బాసర, శ్రీశైలం, జోగులాంబ, భద్రకాళి ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

### అహం ఎదుగుదలకు
## అవరోధం

అహం మనిషి
ఎదుగుదలకు
అవరోధం

అహాన్ని వదులుకో
సహనం పెంచుకోణ
అవరోధాన్ని తొలగిస్తే
నీనిజమైన స్వభావం
తెలుస్తుంది

ఆహాన్ని వదులుకో
వినయాన్ని పెంచుకో
విశ్వాసం పట్టుదల
మనలో ధైర్యాన్ని
పెంచుతాయి

అహం మనపై
ఇతరులలో ద్వేషాన్ని
పెంచుతుంది
సహనం స్నేహాన్ని
పెంచుతుంది
వినయం మనల్ని
ఉత్తములుగా తీర్చి
దిద్దుతుంది

వినయం శక్తి
వంతమైంది
ఆహం విషపూరిత
మైంది
వినయంతో ఉన్నత
స్థానాలకు చేరగలం
సంఘర్షణలతో
ఒంటరివి అవుతావు
బంధాలకు విలువ
ఇవ్వండి
చేసే పనిని ప్రేమించండి
సంతృప్తికర జీవితంతో
మానసిక ఆరోగ్యం
నీ సొంతం అవుతుంది

నేదునూరి
9440245771

## తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం

విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ:

తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం ఉదయం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించినందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మొహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్‌ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేదిక సిద్ధం చేసే టప్పటికీ సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే.. విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే.. ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం.. ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్తలపై నమ్మకం లేదంటున్నారు. అయితే ఇలాంటి కేసులను సుప్రీంకోర్టు తమ పర్యవేక్షణలో దర్యాప్తు చేయిస్తుందా లేదా అన్నదానిపై న్యాయనిపుణుల్లో సందేహాలు ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైవీ సుబ్బారెడ్డి కూడా పిటిషన్ దార్లలో ఉండటంతో.. ఆయన కోసం దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను ప్రశ్నించబోరని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఏమైనా శుక్రవారం ఉదయం జరిగే విచారణలో కేంద్ర ప్రభత్వం వెల్లడిరచే అభిప్రాయాన్ని బట్టి ఏ సంస్థ దర్యాప్తు చేయాలన్నది ఖరారు చేసే అవకాశం ఉంది.



# ఆయిల్ పామ్‌తో అధిక లాభాలు

- ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంచుకొని మెదక్ జిల్లాకు 2000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు పగడ్బందీగా ప్రణాళిక
- ఇప్పటివరకు 1231 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్
- జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 3 నినాదం న్యూస్ :** గురువారం హవేలీ ఘన్ పూర్ రైతు వేదికలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరడం జరిగినది. అంతే కాకుండా ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడినని తెలిపారు. డాక్టర్ రంగనాయకులు ఆయిల్ పామ్ సాగు కూలంకషంగా వివరిస్తూ ఎకరానికి 57 మొక్కలు, 9 9మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్దతి ద్వారా నాటుకోవచ్చు, ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చును. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 13,500/-. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 1,62,000/- ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ.1,20,000/- పొందవచ్చని మరియు రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1231 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి ఇప్పటివరకు 233 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టించడం జరిగింది.కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరుగుచున్నది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు టెక్నికల్ వినయ్, మెదక్ డివిజన్ వ్యవసాయ ఉప సంచాలకులు విజయ నిర్మల రాష్ట్ర ఆయిల్ పామ్ టెక్నికల్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి నర్సాపూర్ ఉద్యాన అధికారి సంతోష్, మెదక్ ఉద్యాన అధికారి రచన, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ విస్తరణ అధికారుల మరియు డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ వారు హవేలీ ఘన్ పూర్ మండల రైతులు హాజరయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసిన ప్రజలు, నేతలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించా లని వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేపట్టుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఊర్లోకి వచ్చిన కొండచిలువ


- పట్టకొని అటవీశాఖ అధికారులకు అప్పగించిన యువకులు



**కొడంగల్ నినాదం :** కొండచిలువ లు అడవులలో, గుట్టప్రాంతాల్లో తిరుగుతూ ఉంటాయి. ఇటీవల కాలంలో చాలా అరుదుగా కనపడుతున్నాయి. అడవులు అంతరించి పోవడం, రేడియేషన్ పెరిపోవడం మూలాన చాలా రకాల జంతువులు, పక్షులు కూడా కనుమరుగవుతన్నవి. చాలా అరుదుగా అక్కడక్కడా ఎప్పుడో ఓసారి మెరుపు తీగల కనపడుతుంటాయి.కొండచిలువ లు, పులులు, జింకలు వంటి వన్యప్రాణులు నేటి తరం పిల్లలకు ఫోన్, ఇంటర్నెట్, పుస్తకాలు, లేదా జూపార్క్ వంటి ప్రదేశాలలో మాత్రమే కనపడుతున్నాయి. కానీ ఇటీవల కాలంలో చాలా ప్రాంతాల్లో పులులు, జింకలు ఊర్లోకి ప్రవేశిస్తున్న ఘటనలు చాలానే చూస్తున్నాం.అడవులు అంతరించికుపోవడం, రియల్ ఎస్టేట్ ప్రభావం వల్ల కొండ ప్రాంతాలు, గుట్ట ప్రాంతాలు సాగులోకి రావడం వంటి తదితర కారణాలు ఏవైనా కావచ్చు,కానీ అడవుల్లో ఉండాల్సిన జీవరాశులు అప్పుడప్పుడు గ్రామాల్లో కి వస్తున్నాయి.ఇదే ఘటన దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామంలోకి బుధవారం రాత్రి 8.30 గంటల సమయం లో కొండచిలువ వచ్చినట్లు గ్రామస్తులు గమనించారు.దానిని చూసిన కొంతమంది భయానికి గురయ్యారు. కానీ ధైర్యం చేసిన యువకులు మాత్రం కొంతమంది చంపడానికి ప్రయత్నం చేసినప్పటికీ, ఇంకొందరు ఆలోచించి దానిని పట్టుకుని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని యువకులు పట్టుకున్న కొండచిలువను తీసుకెళ్లి సమీపంలో ఉన్న అడవులలో వదిలేశారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదనీ, గ్రామస్తులు అనుకున్నారు.కొండచిలువ ను పట్టుకున్న వారిలో నాగేష్, రవి కుమార్, బసిరెడ్డి, మహెందర్,చాకలి ప్రకాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

- ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్



**కొల్చారం, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అవతారంలో పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ దంపతులు అమ్మవారికి మొదటి పూజ నిర్వహించారు. తమ గ్రామంలో అరిష్టాలు తొలగిపోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అయిష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యేడు ఆనవాయితీగా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి మొదటి పూజ నిర్వహించడం తమకు సంతోషాన్ని, తమ కుటుంబానికి శుభాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.


## పెద్ద తుప్పర తండాను సందర్శించిన కలెక్టర్ శశాంక్



**శంషాబాద్ అక్టోబర్ 3 నినాదం న్యూస్ :** శంషాబాద్ మండలం, పెద్దతూప్ర తాండ గ్రామం లో నిర్వహించినటువంటి కుటుంబ డిజిటల్ సర్వే కార్యక్రమానికీ వచ్చేసినటువంటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్. శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ రైతుల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది, రైతులకు పట్టా పాస్ బుక్ లు రాని వారందరికీ వచ్చేలా చూడాలని కలెక్టర్ తో కోరడము జరిగింది. ఈ కార్య క్రమములో శంషాబాద్ ఎమ్ ఆర్ ఓ రవీందర్ దత్తు, ఎంపి డివో ముని, ఎంపీవో ఉషా కిరణ్, మాజీ సర్పంచ్ సభావాత్ హస్లీ, బిఖ్య నాయక్, రాములు నాయక్, శశికాంత్, రంజా నాయక్, వర్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖల అధికారులు నాయకులు, గ్రామస్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోను హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో ఏర్పాటుకు సహకరించండి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** జగత్ గిరిగుట్టలో ఇతర జిల్లాలకు చెందిన సుమారు 50 బస్సులు ప్రతి రోజు రాత్రి నిలిచి ఉంటాయని, నిత్యం వందలాదిమంది ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తునందున ప్రయాణికుల సౌకర్యార్థం జగద్గిరిగుట్టలో బస్ డిపోను ఏర్పాటు చెయ్యాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో నూతన బస్ డిపోలను ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదని అందులో జగద్గిరిగుట్ట కూడా ఉండేలా చూస్తామని సిపిఐ నాయకత్వానికి హామీ ఇచ్చినట్లు సిపిఐ ఉమా మహేష్ ప్రకటనలో తెలిపారు.

సిపిఐ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సార్లు బస్ డిపో కోసం పోరాటం చేశామని, వినతిపత్రాలు కూడా ఇచ్చామని,కలెక్టర్ కు కూడా సర్వే చెయ్యమని చెప్పామని,జగద్గిరిగుట్టలో బస్ డిపో ఏర్పడటం వల్ల ట్రాఫిక్ రద్దీ తీరుతుందని వినతిపత్రంలో సూచించారు. ఇతర జిల్లాల నుండి వచ్చి ఆగే ఆయా డిపోలకు చెందిన సిబ్బంది విశ్రాంతి తీసుకోవచ్చని తెలిపారు.ప్రజలకు ఉపాధి లభిస్తుందని వెంటనే బస్ డిపో ఏర్పాటు కొరకు సహకరించాలని కోరారు.మంత్రి ని కలవడానికి చొరువ చూపి దగ్గరుండి మంత్రి ని కల్పించడానికి పూర్తి సహకారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి నీ అందించారని వారికి సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ టీ నర్సింహా, సమితి సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## టీవీఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల్లో.. అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలలో టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లలో సంబరాలు జరుపుకున్నారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పది రకాల "ఎంగిలిపూల బతుకమ్మ" కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రకృతి ప్రసాదించిన రంగు రంగుల పూలతో అందమైన బతుకమ్మను పేర్చి అడవిలో నుండి ఇంటిలో గౌరమ్మగా పసుపు కుంకుమలతో అలంకరించి సౌభాగ్యాన్ని కుటుంబ సౌఖ్యాన్ని క్షేమంగా చూడాలని అమ్మవారిని కొలిచి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి మాతృమూర్తులు (తల్లులు) పాల్గొన్నారు. చిన్నారులు రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి బతకమ్మ పండుగకి శోభను చేకూర్చి కోలాటం వంటి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సురా రవిచంద్ర రెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు "బతుకమ్మ "మరియు " దసర "పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## చింతల్ వెంకటేశ్వరనగర్ బచ్పన్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్, వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ టి వి ఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఎంగిలి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి, చామంతి, గులాబీ, సీతమ్మవారి జడబంతి వంటి తీరొక్క పూలతో ఉపాధ్యాయ బృందం బతుకమ్మలను అత్యంత భక్తి శ్రద్ధలతో పేర్చారు. అనంతరం బతుకమ్మకు పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కోటిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంప్రదాయ దుస్తులు ధరించి, తమ ఆటాపాటలతో, కోలాటాలతో బతుకమ్మ చుట్టూ చేరి సందడి చేశారు. దాండియా ఆటలతో, బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణంతా కోలాహలంతో మారుమోగింది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ ఉత్సవంలో చురుకుగా పాల్గొనగా, తమ పిల్లల సరదా ఆటలు చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలు సంతోషకరమైన, సాంస్కృతిక విలువలను ప్రదర్శించే వేడుకగా మారాయి, విద్యార్థులలో భారతీయ సంస్కృతికి పట్ల అభిమానం పెరిగింది. విద్యార్థులు పరస్పర సంబంధాలను పెంపొందించుకోవడానికి, సాంప్రదాయ పద్ధతులను పునరుజ్జీవింప చేసుకోవడానికి ఈ ఉత్సవాలు గొప్ప వేదికగా నిలిచాయి.

## దుర్గామాతను దర్శించుకున్న కేఎం ప్రతాప్ కుటుంబ సభ్యులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ శ్రీ కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ లు కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కే ఎం ప్రతాప్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా, నిరంకా టంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నదన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు ముందస్తుగా ఏర్పాటు చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, నక్క ప్రకాష్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉల్పి వెంకటేష్ కురుమ, పోతరాజు మహేందర్ కుమార్, ఠాకూర్ విజయేందర్ సింగ్,నక్క నాగరాజ్, సునీల్, ఫణి, నార్ల కంటి శ్యాం కురుమ,కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సీపీఎం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ (నినాదం న్యూస్) :** సిపిఎం సూరారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గాజులరామారం సర్కిల్ డీఈ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, శాఖ కార్యదర్శులు, పసుల అంజయ్య, రావుల స్వాతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి వృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్లను, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని కోరారు. డివిజన్ పరిధిలో వర్షాల వలన చాలామంది ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ ప్రబలుతున్నాయని వెంటనే ప్రభుత్వం పేదలకు ఉచిత మొబైల్ వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరాజు అంబయ్య, కృష్ణ, లక్ష్మి, దుర్గానాయక్ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు చేరువలో నాణ్యమైన వైద్యం

- ఘనంగా మా శారద హాస్పిటల్ 4వ వార్షికోత్సవం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 నినాదం న్యూస్:** సమాజ శ్రేయస్సుకై నిరంతరం కృషి చేస్తూ ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగుతున్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మా శారద హాస్పిటల్ 4 వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా జస్టిస్ జస్టిస్ సున్నం శ్రీనివాస్ రెడ్డి వికారాబాద్ పాల్గొన్నారు. ముందుగా హాస్పిటల్లోని డయాలసిస్ పరికరాన్ని ప్రారంభించారు, సమాజమే తన కుటుంబంగా భావించి, గ్రామీణ పేద ప్రజలకు అతి తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్యం అందిస్తూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చేరువగా వైద్యం అందించడం గొప్ప విషయం అని మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ దంపతులు, మరియు వారి సభ్యులను అభినందించారు, ప్రభువు రోజుల్లో వికారాబాద్ ప్రాంతంలో యజ్ఞ ఫౌండేషన్, మా శారద హాస్పిటల్ మహనీయుల అడుగుజాడల్లో ఆశయాలను ముందుకు సాగిస్తూ మరెన్నో వసంతాలు పూర్తి చేసుకుంటూ సమాజ ఉన్నతికి తోడ్పడాలని అతిథులు కోరుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు, ఈ కార్యక్రమంలో గుంటూరు మాతాజీ, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రముఖ వక్త భాస్కరయోగి, వడ్ల నందు, కెపి రాజు, శివరాజ్, రాజు నాయక్, వెంకటయ్య పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, వ్యాపారవేత్తలు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్రికను పూర్తి చేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బిజెపి నేత గాజులరా మారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులకు, గుత్తేదారుకు సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ టు లో చేపట్టిన రోడ్డు పనులను స్థానిక నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పిరారెడ్డి, జనరల్ సెక్రెటరీ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ వాటర్‌ను ప్లాట్‌లలోకి వదులుతున్న సత్పుర అల్ పైన్ అపార్ట్ మెంట్ నిర్వాహకులు

- చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





**చేవెళ్ల /శంకర్‌పల్లి అక్టోబర్ 03: (నినాదం న్యూస్):** సత్పుర అల్ పైన్ అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న వారు సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ వాటర్ ను పక్కనే ఉన్న ప్లాట్ లలోకి వదులుతున్నారని స్థానిక ప్రజలు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి వైపుకు వెళ్లే దారిలో ఉన్న సత్పుర అల్ పైన్ అపార్ట్ మెంట్ లో ప్రజలు నివాసం ఉన్నారు. అపార్ట్ మెంట్ కు ఆనుకొని కొన్ని ప్లాట్లు ఉన్నాయి. అపార్ట్మెంట్ నుండి వచ్చే సెప్టిక్ ట్యాంక్, అండర్ డ్రైనేజీ వాటర్ పక్క ప్లాట్ లోకి వదులుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపార్ట్మెంట్ పై తగు చర్యలు తీసుకోవాలని, సమస్యను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.



# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డు

- పైలెట్ ప్రాజెక్ట్ సర్వేను ప్రారంభించిన మంత్రి కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (నినాదం న్యూస్)**
ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి 12వ డివిజన్ దేశాయి పేటలో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగా 200 వందల యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌తో పాటు 500లకే గ్యాస్ సిలిండర్లను అందజేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 నుండి 10 లక్షల పెంచడం, రైతులకు రుణమాఫీ చేయడం, ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్‌గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డు కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్డును రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా సర్వే ప్రారంభించడం జరుగుతున్నదని అందుకుగాను వరంగల్‌లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని దేశాయిపేటలో ప్రారంభించుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా సర్వే చేపట్టడానికి జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తారన్నారు. ఏమైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయడానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోవడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్ట్ సర్వే నిర్వహణకు డివిజన్ నుండి డేటా పంపించిన క్రమంలో 150 గృహాలను సర్వే చేయడానికి ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని పైలెట్ ప్రాజెక్ట్ అనంతరం అన్ని గృహాల్లో సర్వే నిర్వహించి డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, వాటికి నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూమ్ లకు మరమత్తులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పుడు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేయడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం హర్షణీయం అన్నారు. అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి కొండ సురేఖ,నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ, డిజిటల్ కార్డు పై నగర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వట్టే జానయ్య యాదవ్ దంపతులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 ( నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణం గాంధీనగర్ శ్రీ పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కలెట్లపల్లి మహేష్ స్వప్న కూతురు మొదటి పుట్టినరోజు వేడుకకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే రేణుక జానయ్య యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట పాతర్ల పాడు గ్రామ మాజీ సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్, జానకి రాములు, సైదులు ,వెంకన్న, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## టెక్నాలజీ వలలో పడి మోసపోవద్దు : ఎస్సై

**తుంగతుర్తి,అక్టోబర్ 3(నినాదం న్యూస్):**
టెక్నాలజీ వలలో పడి మోసపోవద్దని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపైన,గంజాయి,డ్రగ్స్,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళా బృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై,సైబర్ నేరాలపై,గంజాయి,డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పోలీస్ శాఖ



పటిష్టంగా పని చేస్తుందని తెలిపారు. బ్యాంక్ ఖాతా ఏటిఎం కార్డ్ ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు అని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం సమాజంలో జరిగే మోసాలపై చక్కటి సాంస్కృతిక పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ హెూంగార్డ్ లింగయ్య, వీరు నాయక్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపయ్య,క్రిష్ణ,చారి,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరిగా అమ్మవారు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని 22వ వార్డు రాజీవ్ నగర్‌లో కొలువై ఉన్న అమ్మవారు బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోనె విజయ, రేబెల్లి సుజాత, కడియం విజయ ,శ్రీశైలం, ప్రవీణ్ ,ఉపేందర్ ,మధు, ఇతరులు పాల్గొన్నారు.



# సరిహద్దు ప్రాంతాల్లో ట్రై ఇండ్ రాబందుల సంచారం

- తెలంగాణ - చత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో ఉద్రిక్తత
- మావోయిస్టుల పనా? లేక భద్రతా బలగాల పని
- కుబీలాగుతున్న తెలంగాణ పోలీసులు

**మణుగూరు అక్టోబర్ 3( నినాదం న్యూస్) :**
తెలంగాణ చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ట్రై ఇండ్ రాబందుల సంచారం కలకలం రేపుతోంది. దీంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉధృత పరిస్థితులు నెలకొని ఉన్నాయి. బుధవారం చర్ల మండలంలో ఛత్తీస్గఢ్ ప్రాంతం సరిహద్దుల్లో ట్రెండ్ రాబందులు సంచరించి, అందులో ఒక రాబందువు ఆకాశంలో ఎగురుతూ భూమి పైకి శ్వేధ తీర్చుకునేందుకు చర్ల మండలం సరిహద్దు ప్రాంతాల్లో దిగింది. నిరసించిపోయి శ్వాస తీర్చుకుంటున్న రాబందుని స్థానికులు గుర్తించారు. రాబందు దగ్గరికి వెళ్లి దానిని బంధించారు. పరిస్థితిని గమనించిన స్థానికులు ఆకలితో ఉన్నట్లు గమనించారు. వెంటనే రాబందు ఆకలి తీర్చేందుకు పచ్చి మాంసాన్ని అందించారు. అప్పుడు ట్రైన్ల రాబందు కాళ్లకు జిపిఎస్ ట్రాన్స్మిటర్ కెమెరాను అమర్చుడాన్ని స్థానికులు గమనించారు. స్థానికులు అందించిన పచ్చి మాంసాన్ని ఒక్క నిమిషంలో భుజించి మరలా శ్వాస తీర్చుకునేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. ఆ రాబందు కాళ్లకు జిపిఎస్ ట్రాన్స్మిటర్స్ కెమెరాలను అమర్చడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానికులు అంచనా ప్రకారం ఇది మావోయిస్టుల పని లేక భద్రత బలగాల పని అనే విషయంపై పలు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మావోయిస్టు శిబిరాలను గుర్తించేందుకు భద్రత వర్గాలు చేసిన పని లేక? భద్రత బలగాల కదలికలను గుర్తించేందుకు మావోయిస్టులు చేసిన పనిగా పలు అనుమానాలు వ్యక్తం అవుతోంది. లేక ఇది శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా దేశాల పని అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రెండ్ రాబందుల సంచారం జిపిఎస్ సాటిలైటర్స్ కెమెరాలను అమర్చడం ఇది నిపుణుల ప్రయోగంగా భావిస్తున్నారు. అనంతరం స్థానికులు ఆ రాబందుని గాలిలోకి వదిలేయక ఆకాశంలో ఎగిరిపోయినట్లు తెలిపారు. ఈ రాబందుల సంచారంపై తెలంగాణ పోలీసులు నోరు మెదపడం లేదు. రహస్యంగా కుబీ లాగుతూ విచారణ చేస్తున్నట్లు సమాచారం. కానీ ఈ రాబందుల కాళ్లకు అమర్చిన సాటిలైట్ ట్రాన్స్మిటర్ కెమెరాలు చాలా శక్తివంతమైన ఉన్నట్లుగా స్థానికులు



భావిస్తున్నారు. ఈ రాబంధువులు ఆకాశంలో ఏడు నుంచి ఎనిమిది కిలోమీటర్లు ఎత్తులో సంచరిస్తూ భూమిపై ఉన్న చిన్న కోడి పిల్లను సైతం గుర్తించ కలిగే సామర్థ్యం ఉన్న కంటి చూపు కలిగిన పక్షి. వీటికి కాళ్లకు అమర్చిన ట్రాన్స్మిటర్లు కెమెరాలు కూడా చాలా శక్తివంతంగా పనిచేస్తాయని, తద్వారా ఈ కెమెరాల ద్వారా నీలి చిత్రాలను భూమిపైకి పంపించే విధంగా అమర్చినట్లు తెలుస్తుంది. కాగా జిపిఎస్ శాటిలైట్ ట్రాన్స్మిటర్ కెమెరాపై చైనా దేశానికి చెందిన లిపి ఉన్నట్లు స్థానికులు గుర్తించినట్లు సమాచారం.

## పంట మార్పిడి విధానంపై అవగాహన ఉండాలి : ఎంపీడీవో

- ఉపాధి హామీ పనులపై గ్రామసభ

**పినపాక ( అక్టోబర్ 2) నినాదం న్యూస్**
పంట మార్పిడి విధానంపై రైతులు అవగాహన కలిగి ఉండాలపి ఎంపిడిఒ రామకృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో పినపాక పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయంతో బస్టాండ్ ఆవరణలో గల పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని శ్రమదానంలో భాగంగా చేపట్టారు. తదుపరి గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళికలో భాగంగా గ్రామసభను ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షతన గ్రామస్తులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని వాణిజ్య పంటల వైపు తమ



వ్యవసాయాన్ని కొనసాగించాలని తద్వారా ఆర్థిక వృద్ధి సాధించడమే కాకుండా భూమిలో సారాన్ని పెంచుకునే సౌలభ్యం దొరుకుతుందని, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, పాడి సంపద వృద్ధి వైపు తమ దృష్టిని సారించాలని వీటికి అవసరమయ్యే ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించే విధంగా తాము కృషి చేస్తామని సూచించారు. ఉపాధి హామీ పనుల ప్రణాళిక తయారీలో భాగంగా స్థానిక రైతులు, గ్రామస్తులు సూచించిన విధంగా పనుల కార్యక్రమాలను చేపట్టాలని నూతనం గా నిర్మించే రహదారులు, వ్యవసాయ భూముల్లో ఇంకుడు గుంతల నిర్మాణం, కాలువల పూడికతీత పనులకు సంబంధించి తగు సూచనలను తమకు తెలియజేయాలని వీటిపై సరైన ప్రణాళిక రూపొందించి ఉపాధి హామీ పనులను చేపట్టాలని స్థానిక సెక్రటరీ పి ఉమామహేశ్వరరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, పినపాక ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీనివాస్, మహిళలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 108లోనే ప్రసవం



**ఆళ్లపల్లి అక్టోబర్ 3 నినాదం న్యూస్**
108 వాహనంలో మహిళ ప్రసవించింది. గురువారం నాడు యాసారపు బాలమణికి పురిటి నొప్పులు ఎక్కువ కాగా 108 వాహనానికి భర్త సమాచారం అందించడంతో హుటా హుటిన మర్కోడు చేరుకొని గర్భిణీని వాహనంలో తీసుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలోనే 108 వాహనంలో ప్రసవం పైలట్ తులసీరామ్, ఈఎన్టీ పరమ భాగ్యమ్మ ఆధ్వర్యంలో కాన్పు చేశారు. పండంటి మగ బిడ్డకు తల్లి జన్మనిచ్చిందని భర్త ఉదయ్ కుమార్ తెలిపారు. తల్లి మగ బిడ్డ క్షేమంగా ఉండడంతో 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శ్రమదానం



**పినపాక ( అక్టోబర్ 3) నినాదం న్యూస్**
పినపాక మండల కేంద్రం లోని బస్సు షెల్టర్ ప్రాం తంలో పినపాక మండల ఎంపీడీవో, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు స్పెషలాఫీసర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉమామహేశ్వరరావు, గొగ్గలి నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు

- సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, (సెప్టెంబర్ 03), నినాదం న్యూస్**
దేశాభివృద్ధిలో పల్లెలకు ప్రముఖ పాత్ర పోషిస్తాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 60 లక్షల రూపాయలతో బొమ్మరాజుపల్లి, పెంటన్న గూడెం, భూపాలపట్నం, చింతల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, సీతారామపురం సిసి రోడ్లను గురువారం ప్రారంభించారు. పెంటన్న గూడెంలో విద్యార్థులతో ముచ్చటించి పెంటన్న గూడెంలో ఉన్న సమస్యలు స్వయంగా అడిగితెలుసుకున్నారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం - రాయిగూడెం రెండు కోట్ల 20 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండలంలోని



బతుకమ్మ పండుగ ముందే సీసీ రోడ్లు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కానుకలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసమే ఉన్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తను సంప్రదించాలని కోరారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులో లక్ష 20 వేల రూపాయలను సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పినపాక మండల పరిధిలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, పినపాక మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

**నూతనకల్ అక్టోబర్ 3 నినాదం న్యూస్**
మండల పరిధిలోని పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ చురగంటి చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ మంచి మనసు, సేవా భావం, అందరితో ఆప్యాయంగా ఉండే తత్వం, ప్రతి ఒక్కరికి గౌరవించే విధానం ఉంటే స్వామివారి ఆశీర్వాదం ఉంటాయన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మా ఎన్నికకు సహకరించిన నాయకులు ప్రజలకు ధన్యవాదాలు అని చెప్పారు.



# స్వచ్ఛభారత్ నీ అడ్రస్ ఎక్కడ.. ?


- మండలంలో కనపడని పారిశుద్ధ్య పనులు
- జ్వర పీడుతలతో మంచం పట్టిన గ్రామాలు
- ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని మండలాధికారులు
- నిధులు లేవంటూ చేతులెత్తేసిన అధికారులు
- ఇదేమి చోద్యం అంటున్న ప్రజానీకం




**ఖమ్మం రూరల్, అక్టోబర్ 03**
ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్‌ను పకడ్బందీగా నిర్వహి ంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రారంభించాయి. కానీ గ్రామస్థాయిలో అవి కనీసం కంటికి కూడా కనబడటం లేదు. గ్రామాల్లో ఏ వీధి చూసిన ఏముంది గొప్పతనం రహదారిపై ప్రవహి స్తున్న మురుగునీరు తప్పా... అపరిశుభ్రత లేకుండా చూడవలసిన గ్రామస్థాయి సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా, లేక నిధుల కొరత.. అనే దానిపై ప్రధానంగా గ్రామాల్లో చర్చ కొనసాగుతోంది. ఏది ఏమైనప్పటికి సామాన్య ప్రజానీకం అపరిశుభ్రత వలన జబ్బుల పాలవుతు న్నారు దీనికి బాధ్యులెవరు.. స్వచ్ఛభారత్ కార్యక్ర మంలో ముమ్మరంగా అన్ని శాఖలతోపాటు ప్రజా ఆరోగ్య శాఖ పాల్గొనాల్సి ఉండగా ప్రజా ఆరోగ్య శాఖ మమా అనే కార్యక్రమాన్ని పూర్తిచేస్తుంది. దీంతో ప్రభుత్వాలు ఆశించిన ఫలితాలు రాకపోవడంతో అవి ప్రజా ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతున్నట్లు పలువురు వాపోతున్నారు.

ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ శూన్యంగా మిగిలిపోతుందనే అంశం ప్రజల్లో నాటుకు పోయింది. ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా స్వచ్ఛ భారత్ పకడ్బందీగా నిర్వహించాలని ప్రతి గ్రామంలో అపరిశుభ్రత వాతావరణం లేకుండా చూడవలసిన బాధ్యత మండల, గ్రామ అధికారులపై ఉందని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ మండల, గ్రామాధికారులు మమా అనే వెళ్ళిపోతున్నారు, కానీ ఈ విషయంపై స్థానిక ప్రజానీకం ప్రశ్నిస్తే నిధులు లేవని చల్లగా చావు కబురు చెప్తున్నారు.

### స్వచ్ఛభారత్ గాలికేనా..



కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన స్వచ్ఛభారత్ గాలి మాటలేనా అని ప్రజానిక చర్చించు కుంటున్నారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని గత ఐదు సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పలు పథకాలతో పాటు ఈ పథకం కూడా అమలు చేసింది. కానీ అందుకు తగ్గట్టుగా నిధులు ఏర్పా టు చేయకపోవడంతో గ్రామస్థాయిలో ఈ పథకం ఆశించినట్లుగా ఫలితాలు రాకుండా పోతున్నాయి. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ దిశగా ఉపాధి హామీ పథకం నుండి కావలసిన నిధులను కేటాయిస్తున్నా మని చెప్పినప్పటికీ, వారి మాటలు నీటి మీద రాతలు లాగానే మారిపో యాయి. ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజానికం మరుగుదొడ్లు నిర్మించుకున్నప్పటికీ నేటి వరకు నిధులు మంజూరు కాలేదు.. దీంతో మిగిలిన ప్రజానికం అంతగా ఆసక్తి చూపించకపోవడం విచార కరం. ఉపాధి హామీ సిబ్బంది సైతం నిధుల జాప్యం పట్ల విచారణ వ్యక్తం చేస్తూనే కొత్తవారిని ప్రోత్సహిస్తున్న సందర్భాలు ఉన్నాయి.. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఆశించిన ఫలితాలు రాకుండా పోతున్నాయి. మండల స్థాయిలో ఈ పథకం గురించి పూర్తిస్థాయిలో ప్రజానీకానికి వివరించే విధంగా స్థానిక మండల పరిషత్ అధికారి చూపక పోవడంతో స్వచ్ఛభారత్ నిర్లక్ష్యానికి గురవుతోంది.



### స్థానికంగా ఉండని గ్రామ కార్యదర్శులు

గ్రామస్థాయి అధికారులు స్థానికంగా ఉండి ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచుకొని వాటిని పరిష్క రించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ ఏ గ్రామ స్థాయి అధికారి కూడా గ్రామాల్లో ఉండకుండా జిల్లా కేంద్రంలో ఉండి రాకపోకలు కొనసాగి స్తున్నారు. దీని ద్వారా గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలపై అవగాహన లేకపోవడంతో వారు మండల అధికా రులకు పూర్తి సమాచారాన్ని అందించడంలో విఫలమ వుతున్నారు. ప్రస్తుతం ఉన్న అధికారులు కేవలం మండల కార్యాలయానికి పరిమితమై మండల అధికారిని ప్రసన్నం చేసుకునే దిశగా ప్రయత్నాలు తప్పా, సమస్యలపై దృష్టి సారించడం లేదు. అదే రీతిలో మండల పరిషత్ అధికారి సైతం గ్రామాలపై అజమాయిషి లేకపోవడంతో వారు చెప్పినట్టుగానే నడుచుకుంటూ ముందుకు వెళుతున్నారు.

### వస్తున్నామ పోతున్నామా రీతిలో గ్రామ కార్యదర్శిలు

ప్రభుత్వం ప్రకటించిన ఏ కార్యక్రమానికి స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తూ, వస్తున్నామా .. పోతున్నామా అనే రీతిలో గ్రామ కార్యదర్శిలు వ్యవహరిస్తున్నారని, ఈ విషయం పట్ల ఆయా గ్రామ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. స్వచ్ఛ భారత్ ఈ మిషన్, స్వచ్ఛ భారత్ పట్ల అవగాహన లేకపోవడం వలన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్ర మాల్లో అంతగా ఆసక్తి చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తద్వారా గ్రామాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. దీంతోపాటు మండల స్థాయి అధికారులు గ్రామ కార్యదర్శులకు కావలసిన అవగాహన కల్పించకపోవడంతో వారు సైతం మండల అధికారుల బాటలోనే నడుస్తున్నారు. ఈ కోవలోనే

### కార్యదర్శుల పనితీరు చూడని జిల్లా పంచాయితీ అధికారి

జిల్లాలో కార్యదర్శుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి అవగాహన కల్పించి ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచే విధంగా తర్ఫీదు ఇవ్వాల్సిన జిల్లా పంచాయతీ అధికారి నిమ్మక నీరెత్తనట్లు ఉండడం విస్మయం కలిగిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో పనిచేసిన అధికారులు ప్రతిరోజు మండలంలోని ఏదో గ్రామంలో అవగాహన కల్పిస్తూ ప్రజా చైతన్యం వచ్చే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. కానీ ప్రస్తుత అధికారి ఆ దిశగా ప్రయాణిం చకపోవడంతో గ్రామస్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా మారి ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమై నాప్పటికీ జిల్లా పంచాయతీ అధికారి గ్రామ కార్య దర్శిల పనితీరు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి వారు తప్పనిసరిగా గ్రామాల్లో ఉండి అపరిశుభ్రత వాతావరణం తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మండల పరిధిలోని ఆయా గ్రామాలైన గుదిమళ్ళ, గుర్రాలపాడు, పెద్దతండ, ఏదులాపురం, ఆరంపుల ఆరెకోడు.. ఇలా గ్రామాలు చెప్పుకుంటూ పోతే ఏ గ్రామం చూసిన ఏముంది గొప్పతనం. అపరిశుభ్రత గుంతలు తప్ప అనే చందంగా ఆ గ్రామాలు తయారయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన గ్రామస్థాయి లో ఉన్న అధికారులు వాటిని పకడ్బందీగా నిర్వహించినప్పుడే ఫలితాలు వస్తాయి. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పిన గాంధీజీ మాట లను నేటి అధికారులు మరిచి వారి ఇష్టానుసారంగా కొనసాగుతున్నారు. దీంతో మారుమూలలో ఉన్న గ్రామీణ ప్రజలు అపరిశుభ్రత వాతావరణంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

## ప్రజల మీద అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి**



**నూతనకల్ అక్టోబర్ 3 నినాదం న్యూస్**
మండల పరిధిలోని నవరాత్రి ఉత్సవాలో భాగంగా కనకదుర్గ దేవీ అమ్మవారి ఆశీస్సులు ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి అన్నారు. కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణ శ్రీ, రమేష్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**- భూపాలపల్లి ప్రముఖ వైద్యులు ప్రధాన్**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 03 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యతపై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. యోగా సాధనతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు ప్రధాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన ముఖ్యమైనదిగా పరిగణంలోకి తీసుకోవాలన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఇది మీ మనస్సు, శరీరానికి ప్రశాంతత, శాంతిని కలిగిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ నొప్పి వంటి రుగ్మతలకు సహాయపడుతుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగ అలవాటు చేసుకోవాలని బాల బాలికలకు సూచించారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, రాగి జావా తో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, శేఖర్, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డితోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

## బూడిదిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**- పిహెహెచ్ సి వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**



**కాటారం, అక్టోబర్ 3, నినాదం న్యూస్**
కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ప్రజలకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను గురువారం పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారాల్లో డ్రైడేలు పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావని, ఇంటి చుట్టురా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా, వుట్టకుండా చూసుకోవాలని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న మురికిగుంటలను వూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ ఉన్న మురికి గుంటలను వూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ మన పరిసర ప్రాంతాలలో నీటి గుంటలలో మురికినీరు నిలు ఉన్నట్లయితే అందులో దోమలు పుట్టి పెరుగడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కలర లాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. జ్వరం అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. కావున ఇట్టి సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్వైజర్ సరళ, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం రజిని, ఆశావర్కర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి మహిళ రైతు మృతి

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 03 నినాదం న్యూస్**



విద్యుత్ తీగలు తగిలి మహిళ మృతి చెందిన ఘటన కమలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ గ్రామానికి చెందిన గంట సూక్కక్క (38) నా మహిళ రైతు తనకున్న రెండు ఎకరాల పత్తి చేనులోకి గురువారం పనికి వెళ్ళింది. ఈ క్రమంలో పత్తి చేనుకు రక్షణగా గతంలో చుట్టూ విద్యుత్ గలతో పాటు సోలార్తీగలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. పనిలో నిమగ్నమైన క్రమంలో పత్తి చేనులోకి కోతుల గుంపు రావడంతో సోలార్ తీగలకు బదులుగా విద్యుత్ తీగ లైన్ ను విద్యుత్ గలకు తగిలించింది. తదుపరి మళ్లీ పనిలో నిమగ్నమైన ఆమె పనిచేస్తూనే ప్రమాదవశాత్తు అతిథిగలకు తాకింది దీంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడే కుప్పకూలి తీవ్ర అస్వస్థత చెంది అక్కడే మృత్యువాత పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి ప్రయత్నం చేసిన అప్పటికే మృతి చెందింది. మృతురాలికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులకు తెలిపారు.

# ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం

**- రోడ్ల పనులను త్వరితగతిగా పూర్తి చేయాలి**
**- పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తాం**
**- మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపర్చేలా రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకలవాడ వరకు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు రూ.140 కోట్లతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంత ప్రజల కల నెరవేర బోతుందని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే రూ.33 కోట్లతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల రోడ్ల పనులకు శ్రీకారం

### ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (నినాదం న్యూస్)**
పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటి ఫ్యాక్స్ నూతన భవనము 500 మెట్రిక్ టన్నుల గోదాములకు పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయల తో రోడ్డు, కొంకపాక నుంచి జమాల్ పురం వయా వడ్లకొండ చెరువు వరకు రూ.2 కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు, జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు, పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు రూ.2 కోట్లతో రోడ్లు, అనంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు అనంతరం గ్రామ నుంచి లోహిత వరకు 1కోటి



80లక్షల రూపాయలతో వేసే రోడ్లకు ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.12 కోట్ల నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేస్క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి, కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ల ప్రజా ప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం

**చౌటుప్పల్ అక్టోబర్ 3(నినాదం న్యూస్)**
నేడు చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రాజు చేతుల మీదుగా ఏ ఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం కానుంది. ఈ సందర్భంగా ప్రోప్రేటర్ చెరుకు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లా సాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి ఉండడంతో చౌటుప్పల్ మున్సి పాలిటీలో ఉన్న యువకుల కోసం ఈ ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానంకు ఎదురుగా ఉన్న హెచ్ఎండి వెంచర్ పక్కన ప్రారంభిస్తున్నందుకు సంతో షంగా ఉందని అన్నారు. మున్సి పాలిటీ వ్యాప్తంగా యువకులు ఈ బాక్స్ క్రికెట్ స్టేడి యాన్ని వినియోగించుకో వాలని కోరారు. ఈ ప్రారంభో త్సవానికి చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదు గా ఉదయం 10 గంట లకు ప్రారంభిస్తారని తెలి యజేశారు. ఈ ప్రార ంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.




## హైడ్రా దృష్టి మరల్చేందుకే అనుచిత వ్యాఖ్యలు

**- మంత్రి కొండా సురేఖ కేటీఆర్పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితం**
**- తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లనల్లా భూపాల్ రెడ్డి**



**కోదాడ(అనంతగిరి) అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
హైడ్రా దృష్టి మరల్చేందుకే మంత్రి కొండా సురేఖతో హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపో వడానికి కారణం కేటీఆర్ ఏ అని కాంగ్రెస్ ప్రభుత్వం అనుచిత వ్యాఖ్యలు చేయించిందని,తక్షణమే మంత్రి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని అనంతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెమటోడ్చి కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టి ఇండ్లు కట్టుకుంటే ప్రభుత్వం కనీస కనికరం లేకుండా వేరే ప్రత్యామ్నాయ మార్గం చూపకు ండా నిర్ధాక్షణంగా ఇండ్లను కండ్ల ముందే కూల్చివేయడంతో అనేకమంది నిరుపేదలు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అక్రమ కట్టడాలు అని తెలిసినప్పుడు వారికి కనీసం వేరే షెల్టర్ చూపించకుండా వారిని వీధిన పడేయడం సమంజసం కాదన్నారు. ఇదే విషయమై హైకోర్టు సైతం తీవ్రస్థాయిలో మందలించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని హీరోయిన్ సమంత,నాగచైతన్య పేర్లను బయటకు తీసుకువచ్చి వారి దాంపత్య జీవితం విడాకులపై అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఆయన ఆరోపించారు.ఒక మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఈ విధంగా మరో మహిళపై వ్యాఖ్యలు చేయడం సమర్థనియం కాదన్నారు.తక్షణమే మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మాజీమంత్రి కేటీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



**చింతపల్లి ,అక్టోబర్ 3 (నినాదం న్యూస్)**
మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభిం చారు. మండల కేంద్రంలోని శ్రీ గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదిత్యని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలను ప్రారంభించారు. మండలంలోని వి.టి. నగర్, తక్కల్లపల్లి, తీదేడు, గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రారంభ రోజున అమ్మవారు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు ఈ సందర్భంగా అమ్మవారి మండపాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్రులు ఉత్సవాల్లో మంత్రి కొండా

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (నినాదం న్యూస్)**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నర్సంపేట రోడ్లో కొలువైన కనక దుర్గామాత దేవాలయంలో శ్రీదేవీ శరన్నవ రాత్రులు ఉత్సవాలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదా య శాఖాల మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన మంత్రి సురేఖకి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. నిర్వాహకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. అమ్మవారి దయతో ప్రజలకు మంచి జరగాలని మంత్రి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొన్నారు.




**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 03(నినాదం న్యూస్ )**
మరిపెడ పట్టణంతో పాటు గ్రామగ్రామాన దుర్గ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. మరిపెడ పట్టణంలోని ఎంపిడిఓ ఆఫీసు ఆవరణలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో విగ్రహ దాత అలువాల ఉపేందర్ ప్రజాపతి,భద్రకాళి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎస్వీయం స్కూల్ ఎదురుగా భవానీ మండపంలో విగ్రహదాత, వీఆర్ సెల్ వరల్డ్ ప్రోప్రయిటర్ గంధసిరి భిక్షపతి,ఉమ దంపతులు దుర్గ మాతకు పండితులు పాకాల సంతోష్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి వివిధ పూజలు ఉంటాయని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో పట్టణం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజల్లో పొన్నం వినయ్,ఉప్పల సతీష్ లింగ మూర్తి, మహేష్, శేఖర్, రజిత పాల్గొన్నారు.



## పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పైలెట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. కోదాడ మున్సిపాలిటీల్లోని 30వ వార్డు, అనంతగిరి మండలం లోని వసంత పురంలో సర్వేని పరిశీలించారు. వార్డులలో ఐదు బృందాలుగా కుటుంబ సభ్యులు వివరాలు సేకరిస్తున్నారు. నేటి నుండి ఐదు రోజుల పాటు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేలో కుటుంబ సభ్యులను జత చేయడం లేదా తొలిగించడాని వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ కార్డు వల్ల ఎలాంటి లబ్ది లేదన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అనంతగిరి తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మ,పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు



**చింతపల్లి, అక్టోబరు 3(నినాదం న్యూస్)**
దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దేవరకొండ బస్ స్టేషన్ నుంచి సంతోష్ నగర్(హైదరాబాద్) వరకు దసరా సెలవుల సందర్భంగా రెగ్యులర్ బస్సులతోపాటు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండలో గురువారం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఈనెల 5 నుంచి 11 వరకు 52 బస్సులు, 13 నుంచి 16 వరకు 32 బస్సులను అదనంగా నడిపిస్తామని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వారి సౌకర్యార్థం ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నూతనకల్ అక్టోబర్ 3 నినాదం న్యూస్**
మండలంలో నూతనకల్ టౌన్, చిల్పకుంట్ల, ఎంకేపల్లి శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు ఏఈ ప్రవీణ్ తెలిపారు. 132 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి 1 గంటల వరకు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### -భూపాలపల్లి ప్రముఖ వైద్యులు ప్రధాన్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికల కు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యత పై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు.యోగా సాధనతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు ప్రధాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన చాలా ముఖ్యమైనదిగా పరిగణంలోకి తీసుకోవాలన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఇది మీ మనస్సు మరియు శరీరానికి ప్రశాంతత మరియు శాంతిని కలిగిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ నొప్పి వంటి రుగ్మతలకు సహాయపడుతుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగ అలవాటు చేసుకోవాలని బాల బాలికలకు సూచించారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, రాగి జావా తో పాటు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, శేఖర్, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డి, తోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

## బూడిదిపల్లిలో వైద్య ఆరోగ్య శిబిరం

### -పిహెహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక



**కాటారం, అక్టోబర్ 3, నినాదం న్యూస్ :**
కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ప్రజలకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ప్రతి వారంలో రెండు రోజులు మంగళ, శు క్రవారాల్లో డ్రైడేలు పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావని, ఇంటి చుట్టురా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న మురికిగుంటలను పూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ ఉన్న మురికి గుంటలను పూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ మన పరిసర ప్రాంతాలలో నీటి గుంటలలో మురికినీరు నిలు ఉన్నట్లయితే అందులో దోమలు పుట్టి పెరుగడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కలర లాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. జ్వరం అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. కావున ఇట్టి సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్వైజర్ సరళ. ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం రజిని, ఆశావర్కర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు




**చింతపల్లి, అక్టోబరు 3(నినాదం న్యూస్):**
దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దేవరకొండ బస్ స్టేషన్ నుంచి సంతోష్ నగర్(హైదరాబాద్) వరకు దసరా సెలవుల సందర్భంగా రెగ్యులర్ స్సులతోపాటు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు.
దేవరకొండ లో గురువారం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఈనెల 5 నుంచి 11 వరకు 52 బస్సులు, 13 నుంచి 16 వరకు 32 స్సులను అదనంగా నడిపిస్తామని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వారి సౌకర్యార్థం ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నూతనకల్ అక్టోబర్ 3(నినాదం న్యూస్):**
మండలంలో నూతనకల్ టౌన్, చిల్పకుంట్ల, ఎంకేపల్లి శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు ఏఈ ప్రవీణ్ తెలిపారు. 132 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి 1 గంటల వరకు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

## ప్రజల మీద అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



**నూతనకల్ అక్టోబర్ 3(నినాదం న్యూస్):**
మండల పరిధిలోని నవరాత్రి ఉత్సవాలో భాగంగా కనకదుర్గ దేవీ అమ్మవారి ఆశీస్సులు ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి అన్నారు. కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణ శ్రీ, రమేష్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన దుర్గమ్మ



**మంథని అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంథని డివిజన్ లోని మంథని, ఖమ్మంపల్లి, ఇప్పలపల్లి, ముత్తారం, రామగిరి, లక్కారం, కేశనపల్లి గ్రామాలలో గురువారం దుర్గామాత కొలువు తీరింది. మొదటి రోజు భక్తులకు బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

# ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపరుస్తాం

- రోడ్ల పనులను త్వరితగతిగా పూర్తి చేయాలి
- పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తాం
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపర్చేలా రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకలవాడ వరకు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు రూ.140 కోట్లతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంత ప్రజల కల నెరవేరబోతుందని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే రూ.33 కోట్లతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ అభ్యర్థుల ధృవపత్రాలను పారదర్శకంగా పరిశీలించాలి



**ఆసిఫాబాద్ అక్టోబర్ 3(నినాదం న్యూస్ ):**
ఉపాధ్యాయ నియామకాలలో భాగంగా చేపడుతున్న ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 341 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఒక్కో పోస్టుకి ముగ్గురు చొప్పున ధ్రువపత్రాలను పరిశీలించడం జరుగుతుందని, ఇందు కొరకు 766 మంది అభ్యర్థులను పిలవడం జరిగిందని, ఇప్పటి వరకు 157 మంది అభ్యర్థులు రావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 5న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ముగుస్తుందని, అభ్యర్థులు సకాలంలో వచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 03 (నినాదం న్యూస్ ):**
జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సదరం శిబిరాలను అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం పొందేందుకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు కావాలని, నూతన సదరం సర్టిఫికెట్తో పాటు సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు రెన్యువల్ కొరకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 7, 18, 23, 28 తేదీలలో శారీరక వికలాంగులు-ఆర్థో (70), 16వ తేదీన మూగ, చెవుడు (50), 22వ తేదీన మానసిక వికలాంగులు (50), 25వ తేదీన కంటిచూపు (40) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన సదరం శిబిరం కొరకు స్లాట్ బుక్ చేసుకొని వెయిటింగ్ జాబితాలో ఉన్న వారిలో ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న వారి మొబైల్ నంబరు సదరం శిబిరంకు రావలసిన తేది సందేశం అందుతుందని, సందేశం వచ్చిన వారు మాత్రమే ఆయా తేదీలలో సకాలంలో సంబంధిత పత్రాలతో హాజరు కావాలని, సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు రెన్యువల్ కొరకు పరిమిత స్లాట్స్ మీ-సేవలో బుక్ చేసుకోవడం కోసం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనని తెలిపారు.

## డి.ఎస్.సి. మెరిట్ లిస్టు అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 03 (నినాదం న్యూస్ ):**
డి.ఎస్.సి. -2024 మెరిట్ లిస్టులో స్థానం కలిగి ఉన్న అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ధృవపత్రాల పరిశీలన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజరై పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డి.ఎస్.సి. -2024 మెరిట్ లిస్టులో ఉన్న 715 మంది అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పరిశీలన కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, అధికారులు ధృవపత్రాలను పరిశీలించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం దేవాలయానికి రహదారి నిర్మాణం

### -బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో ప్రజల సౌకర్యార్థం రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు అన్నారు.గురువారం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో రాష్ట్రీయ రహదారి1నుండి బుగ్గ రాజరాజేశ్వర స్వామి మందిరం వరకు 3కోట్ల రూపాయల సి ఆర్ ఆర్ నిధులతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా మంజూరైన రహదారి నిర్మాణానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఇందులో భాగంగా ప్రజల సౌకర్యార్థం రాష్ట్రీయ రహదారి నుండి బుగ్గ ఆలయం వరకు 3కోట్ల రూపాయల నిధులతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బుగ్గ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ తన స్వంత ఖర్చులతో మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి,కుటుంబ సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళా శక్తి పథకంద్వారా వివిధ అంశాలలో మహిళలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రకృతిలో లభించే పూలనే దేవుడిగా పూజించే బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేబిల్‌తో 2లారీల్లో ఇసుక సరఫరా



**బెల్లంపల్లి అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలో 2ఇసుక లారీలు ముందు వెళుతున్న ఒకే వే బిల్లు కలిగిన ఇసుక లారీ వెంబడి ఎలాంటి పత్రాలు లేకుండా రెండు లారీలు ముందు వెళుతున్న లారీ వెంబడి వెళుతుండగా గుర్తించిన మైనింగ్ శాఖ అధికారులు 3లారీలను తనిఖీ చేసి ఒక లారీ వే బిల్లు సరిగా ఉండగా మిగతా 2లారీలకు వే బిల్లు లేకపోవడంతో వాటిని టూటౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఇసుకను స్థానిక రైల్వే కాంట్రాక్టర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగే పనులకు తీసుకెళుతున్నట్లు తెలిసింది.లారీ ఓనర్ గుడిపేటకు చెందిన వ్యక్తిగా గుర్తించిన మైనింగ్ అధికారులు సురేష్,రాం నరేష్ లు సంబంధిత లారీల యజమాని,కాంట్రాక్టర్లపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.కాగా ఎన్నో రోజులుగా ఇదే తరహాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ సరైన సమయం కోసం మైనింగ్ అధికారులు ఎదురు చూసినట్లు సమాచారం.ఈ మేరకు సంబంధిత లారీల యజమాని,అదేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్ పై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## సిఐని సన్మానించిన ఆటో యూనియన్స్ జెఏసి రాష్ట్ర నాయకులు




**బెల్లంపల్లి అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయిలో పోలీస్ శాఖ నిర్వహించిన సర్వేలో బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రాష్ట్రస్థాయి 3వర్యాంకు దక్కించుకుంది.పౌరులకు సత్వర సేవలు, సమస్యల పరిష్కారానికి మొదలైన చర్యలు తీసుకుంటున్న ఉత్తమ పోలీస్ స్టేషన్ ల ఎంపిక ప్రక్రియను ఇటివలే పోలీస్ శాఖ చేపట్టింది.ఇందు కోసం ఆన్లైన్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో బెల్లంపల్లి వన్ టౌన్ కు మూడో ర్యాంక్ దక్కింది.రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా పౌరులకు సత్వర సేవలు అందించి బాధితుల సమస్యల పరిష్కారాలకు చర్యలు తీసుకున్న టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్యను ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేసి అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్స్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్,బెల్లంపల్లి త్రిసభ్య కమిటి,ఆటో యూనియన్స్ జెఏసి రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు,బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి నీలారపు రవి,ఆటో యూనియన్స్ జెఏసి పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ కాసిపేట రాజయ్య,జిల్లా కన్వీనర్ రేణుకుంట్ల సురేష్,జెఏసి కరీంనగర్ జిల్లా నాయకులు,కరీంనగర్ జిల్లా ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల రాజేందర్,జిల్లా ఆటో సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శు లు మటం సాగర్,కొత్తూరి సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు వాలుక రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగున్ని ఆదుకున్న బెల్లంపల్లి గడ్డం వినోద్



**బెల్లంపల్లి అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ వాసి ఠాకూర్ దుర్గాప్రసాద్ అంగవైకల్యంతో బాధ పడుతున్న సమాచారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం క్యాంపు కార్యాలయంలో బాధితునికి వీల్ చైర్ ను బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు,బలహీన వర్గాల ప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని,ముఖ్యంగా తన నియోజకవర్గంలోని మానసిక వికలాంగులకు అంగవైకల్యం ఉన్న వారికి తాను నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,బట్వాన్ పల్లి మాజీ ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్,నాయకులు దుర్గం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిఎ గడ్డం ప్రసాద్‌కు ఘన సన్మానం




**బెల్లంపల్లి అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుభం షాపింగ్ మాల్ ను గురువారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే పర్సనల్ పిఎ గడ్డం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా షాపింగ్ మాల్ యజమాని,బాల్య స్నేహితుడు లక్కాకుల రాజ్ కుమార్ గడ్డం ప్రసాద్ ను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఒక్కరు తనపై ఎంతో ప్రేమాభిమానాలు చూపించి శుభాకాంక్షలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,వార్డు కౌన్సిలర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేపలు తింటే ఆరోగ్యానికి మంచిది



- చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంత మత్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం న్యూస్ ) :** ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అధ్యక్షతన లోయర్ మానేరు డ్యాం లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లల విడుదల కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.లోయర్ మానేరు డ్యాం లో గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,చేప పిల్లల పంపిణీ కొంత జాప్యం జరిగినా మాట వాస్తవం.గత కొద్ది సంవత్సరాలుగా చేప పిల్లలు పంపిణీ చేసిన వారికి బకాయిలు చెల్లించాల్సి ఉండేది పరస్పర పిర్యాదులు విచారణ జరుగు తుండడం పాత బకాయిలు న్యాయ బద్దంగా రావాల్సినవి ఇప్పించడం,ఇప్పుడు సప్లై చేసిన వారికి కూడా బిల్లులు త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి చెప్పడంతోనే ఈరొజు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.ముఖ్యమంత్రి పట్టుదల కుల వృత్తులు ఉపాధి పొందాలని ఆయన కృషి వల్ల ఈరోజు చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభం జరిగింది.

చేప పిల్లలు తింటే ఆరోగ్యానికి మంచిది.చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంత మత్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది.సప్లై కి సమందించిన సమస్య ఉంది. పాత బకాయిలు చాలా ఉన్నాయి తెలంగాణలో మొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్ సమావేశాలో రివ్యూ చేస్తుంటే చెల్లించాల్సిన బిల్లులు 40 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి 75 వేల కోట్ల పనులు సంక్షన్ చేసి పెండింగ్ పెట్టారు.బలహీన వర్గాల శాఖ మంత్రిగా కమిషనర్ కి విజ్ఞప్తి చేశానన్నారు.శాఖ తనవద్ద ఉన్నప్పటికీ చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.రాష్ట్రంలో అందరూ మంత్రులు ఎంపీలకు విజ్ఞప్తి చేశా..చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేయాలని మానేరు లో 30 లక్షల చేప పిల్లలు కాదు 60 లక్షల చేప పిల్లల కేపసిటీ ఉంది ఈ ప్రాంతంలో చేప పిల్లల ఉత్పత్తి లో కరీంనగర్ ఉత్తర తెలంగాణ లోనే పెద్దది,హుస్నాబాద్ లో అన్ని చెరువుల్లో కూడా చేప పిల్లలు పంపిణీ కి మూడు జిల్లాల అధికారులతో మాట్లాడి ఉపాధి కల్పించేలా చేస్తున్నాం. మోపెడ్ వాహనాలు ,ఐకెపి సంఘాల ద్వారా మార్కెటింగ్ కోసం ఆటో లు ఇస్తున్నారు.

ఎంఎస్ఎంఈ పాలసీ లో తెలంగాణలోని అన్ని కుల వృత్తులను పెడుతున్నాం.మొన్ననే కుల వృత్తులు మెదవులను పిలిచి సమావేశం ఏర్పాటు చేశాం.. కుల వృత్తుల వారికి సాంకేతిక శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తాం.రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేస్తున్నాం.కొనుగోలు కు సంబంధించిన ప్రక్రియ కూడా చేపడతాం.పాత బకాయిలు చెల్లించే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటాం కోల్డ్ స్టోరేజ్ లు పెట్టుకుంటామంటే సబ్సిడీ ద్వారా పెట్టుకోవచ్చు.. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఫిష్ ఎక్స్పోర్ట్ కూడా చేసుకోవచ్చు కరీంనగర్ చేప అంటే అక్కడ కూడా ఇష్టంగా తినేలా మన ఉత్పత్తి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్ రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆలా,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మత్య పారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నేత వెలిచాల రాజేందర్ రావు , కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ,హుజురాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్, కార్పొరేటర్లు ,పట్టణ కాంగ్రెస్ నాయకులు.అంజన్ కుమార్, కోమిటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని నేత ప్రణవ్

- బేడ బుడగ జంగాల కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి
- మొరంపోయడం పట్ల
- కాలనీ వాసులు ఆనందం





**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని రుజువు చేసిన యువ నాయకుడు వొడితల ప్రణవ్. మొన్న వర్షాకాలంలో హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీకి వెళ్లినప్పుడు అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని ప్రణవ్ కు తెలుపగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించారు.భారీ వర్షాలు కురుసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తం అవుతుందని,ఇన్నాళ్లుగా తమ కాలనీని పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ,సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం చూపిస్తున్న ప్రణవ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కారవిషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఇలాగే కొనసాగి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.కొన్నేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను కూడా మానవతా దృక్పథంతో ప్రణవ్ చేస్తున్నాడని పలువురు అభిప్రాయపడ్డారు. పదవిలో ఉన్న నాయకులు చేయలేని పనిని ఏ పదవి లేకపోయినా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలే తన బలం అని నమ్మిన ప్రణవ్ కాలనీ సమస్యలు పరిష్కరించడంలో ముందుకు రావడం తో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,బెడ బుడిగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

## మొదలైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

- 16 సంవత్సరాలుగా అమ్మవారి సేవలో యువశక్తి యూత్ సభ్యులు
- అమ్మవారి దీక్షలో యువశక్తి యూత్



**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని భక్తులు ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శివాలయం వద్ద యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద యూత్ సభ్యులు ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, యువత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని భక్తి పెంపొందించుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని అమ్మవారి ఆశీస్సులతో గత 16 సంవత్సరాలుగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దాతల సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తూ నియమ నిబంధనలతో యూత్ సభ్యులందరూ కూడా అమ్మవారి దీక్ష తీసుకొని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. వచ్చే ఆదివారం అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలి

- కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సయ్య నివాసంలో సమావేశం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం న్యూస్ ) :** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని పేర్కొన్నారు. కరీంనగర్ లోని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెలిచాల రాజేందర్ రావు వెళ్లారు. సందర్భంగా కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ నేతలు సిద్ధం కావాలని సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థులు గెలుపెందేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. వెలిచాల రాజేందర్ రావును కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, కర్ర రాజశేఖర్, మల్లికార్జున రాజేందర్, పొన్నం సత్యం, కార్పొరేటర్ ఆర్ష కిరణ్ మల్లేషం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, చక్రధర్ రావు, పొన్నం శ్రీనివాస్, రమణ, దేవేందర్ పటేల్, 11వ డివిజన్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పిట్టల లింగయ్య, కరీంనగర్ పట్టణ ముదిరాజ్ సంఘం కొలకాని నర్సయ్య, కన్నం అంజికుమార్, కొమ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## జమ్మికుంట ఎస్సై ఆరోగ్యంను సన్మానించిన డీఎస్పీ నాయకులు



**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఆరోగ్యం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదాపూర్ పోలీస్ స్టేషన్ నుండి జమ్మికుంటకు బదిలీపై వచ్చిన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర రీజనల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ జమ్మికుంట మండల కమిటీ సభ్యులు రవితేజ నాయకులు సందీప్ రవికుమార్ రాకేష్ సదానందం రవికిరణ్ శివాజీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో కానరాని ప్రజా ప్రతినిధుల హంగామా

- దుర్గామాత మండపాలను సందర్శించని నేతలు
- ఎన్నికలు వస్తేనే ప్రజలతో దేవుళ్లతో పనా.?



నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ.

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** గత సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాలను అనంతరం ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను అన్ని పార్టీల రాజకీయ నాయకులు సందర్శించి పోటా పోటీన ప్రతి మండపం దగ్గర ఐదువేల రూపాయల విరాళం ప్రకటిస్తూ మంది మార్బలం తో దేవుళ్లను దర్శించుకున్నారు. కానీ ఎన్నికల తర్వాత ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి, దుర్గామాత విగ్రహాలను సందర్శించిన నాయకుడే లేరు. ఆ దేవుడి దయతో ఎన్నికలు పూర్తయ్యాయి అప్పుడు గెలిపించిన ప్రజలతో పనిలేదు దేవుళ్ళ తో పనిలేదని స్థానిక ప్రజానీకం బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అప్పుడు ఎన్నికల సమయం కాబట్టి గ్రామంలో పట్టణంలో నియోజకవర్గంలో ఎక్కడ వినాయకుడి మండపం కనబడిన దుర్గామాత మండపం కనబడిన హుటాహుటిన వెళ్లి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన మూడు ప్రధాన పార్టీల నాయకులు. కానీ మొన్న జరిగిన వినాయక చవితి పండుగ సందర్భంగా విరాళం ఇవ్వకపోయినా పర్వాలేదు కనీసం దేవుడిని దర్శించుకున్న నాయకులు లేరని ఎన్నికల వస్తే తప్ప ప్రజా ప్రతినిధులకు దేవుళ్ళ తో ప్రజలతో పనిలేదని చర్చించుకుంటున్నారు. తెలంగాణ సాంప్రదాయానికి సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాలలో కూడా ఏ ఒక్క ప్రజా ప్రతినిధి హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల వస్తే తప్ప ప్రజలతో దేవుళ్ళ తో పని ఉంటుందని లేకపోతే మాకేం పని అన్నట్టుగా ప్రస్తుత రాజకీయ నాయకుల పరిస్థితి కనబడుతుంది.

## ఎమ్మెల్యేను కలిసిన బాయిల్డ్ రైస్ మిల్లర్స్



**జగిత్యాల, అక్టోబర్ 3 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను గురువారం జగిత్యాల జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న వడ్ల కు 500 బోనస్, ప్రజలకు సన్న బియ్యం పంపిణీ అభినందనీయం అన్నారు.2024 25 ఖరీఫ్ సీజన్లో సీఎంఆర్ ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ విషయంలో రైస్ మిల్లర్ల కి ఎదురయ్యే సమస్యలు వాటి త్వరితగతిన పరిష్కారం గురించి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలె క్టర్ ,ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవీన్ రావు,చెన్న కేశవ్, శ్రీనివాస్ రావు, మధు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కోరపల్లిలో పిచ్చికుక్క స్వైర విహారం

- మూడేళ్ల పాప పెదవి కొరికిన శునకం
- మరో నలుగురికి గాయాలు
- పిచ్చికుక్కను చంపిన గ్రామస్తులు



**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో బుధవారం ఒక పిచ్చికుక్క స్వైర విహారం చేసి నలుగురిని గాయపరిచి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామంలో ఒక పిచ్చ కుక్క ఐదుగురిని కరవడం తో వారిని జమ్మికుంటలోని ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి వైద్యం అందిస్తున్నారు. మూడేళ్ల మద్దర్ల అక్షర తన ఇంటి ముందు ఆడుకుంటుండగా పిచ్చికుక్క వచ్చి పాపపై దాడి చేసి పాప పెదవిని పూర్తిగా కొరికి బీభత్సం సృష్టించింది. కుక్క దాడిలో గండి స్వరూప మొగిలి పాక వెంకటస్వామి తో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ చిన్నారిని వరంగల్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువగా ఉందని వెంటనే గ్రామ అధికారి చొరవ తీసుకొని చంపించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. చివరకు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిచ్చుకను కర్రతో కొట్టి చంపినట్టు గ్రామస్తులు తెలిపారు. పండగ పూట పిచ్చికుక్క స్వైర విహారంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

- దాడిని ఖండించిన హుజురాబాద్ బార్ అసోసియేషన్



**జమ్మికుంట, అక్టోబర్ 2 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కలీం పై సెప్టెంబర్ 28న మాదన్నపేట పోలీసుల దాడిని ఖండిస్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరీ మట్టేల తిరుపతి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను, న్యాయవాదులను కించపరుస్తూ పోలీసులు మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలీంపై పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పులుగు లింగారెడ్డి, భూమిరెడ్డి, వై అరుణ్ కుమార్, జీ నరసింహస్వామి, శ్రీనివాస్, ఏ లింగమూర్తి, సిహెచ్ భాను కిరణ్, ఏం రాజేందర్, మురళి, మౌనిక, సౌమిత్ర, హరిహరన్, కళ్యాణ్, కుమార్, ఆస్మిన్ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ రుసుమును విరాళంగా అందజేసిన అంబేద్కర్ స్టేడియం వాకర్స్

- కరీంనగర్ మేయర్‌గా నాకు అవకాశం వస్తే ఒక్క రూపాయితో దహన సంస్కారం నల్లా కనెక్షన్ తెస్తా
- అంబేద్కర్ స్టేడియంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తా
- సర్దార్‌కు అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అభయం
- కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం న్యూస్ ) :** ఈరోజు కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ విస్తృత ప్రచారం చేసినారు. అంబేద్కర్ స్టేడియంతో పాటు ప్రయివేట్ సంస్థలలో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం చేసినారు. ఉదయం అంబేద్కర్ వాకింగ్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాకర్స్ అసోసియే షన్ సభ్యులు సర్దార్ రవీందర్ సింగ్ కు మద్దతు ప్రకటించి 10.116/- రూపాయల విరాళాన్ని వాకర్ అసోసియేషన్ సభ్యులు వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, నేను జీవిత ఓనమాలు ఈ అంబేద్కర్ స్టేడియంలోనే నేర్చుకున్నానని ఇందులో చేసిన క్రీడా ప్రాక్టీస్ నాన్ను జీవితం విజయం దిశగానే తిసుకు పోయిందని అందుకే మీ అందరి ఆశీస్సుల కోసం ఈరోజు ఇక్కడకు రావడం జరిగిందని నేను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కోసం కృషి చేస్తాను ఇందులో ఒక లైబ్రరీని మొట్టమొదటి నిధులతోనే మంజూరు చేస్తానని అలాగే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికలలో 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న వారు పెద్దఎత్తున ఓట్లు నామోదు చేసుకోవాలని, అన్ లైన్ కానీ, మీ సేవా కేంద్రాలలొ కానీ చేసుకోవాలని, అదేవిధంగా దీని కోసం కరీంనగర్ ప్రత్యేకంగా మా కార్యాల యంలో నామోదు పాత్రలు అందుబాటులో ఉన్నాయని మీ దగ్గరకు కానీ లేదా మీఇంటికి కూడ మా కార్యకర్తలు వచ్చి నామోదు చేసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలలో అమలు పరిచే విధంగా నేను కృషి చేస్తానని, ఇంకా వారి కోసం అనేక ఒక్క కొత్త పథకాలు తీసుకోని వస్తానని, ఈ రూపాయి హెల్త్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ప్రతి పట్టభద్రుడి కుటుంబంలో ఒక భరోసా తీసుకు వస్తానని వారు అన్నారు. అదేవిధంగా శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన వారి గొంతుకగా పట్టభద్రులకు ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం వారిలో ఒకడిగా పోరాటం చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, రమణారెడ్డి, పెంచాల కిషన్ రావు, ఓల్లల శ్రీనివాస్ గౌడ్ , సర్దార్ బిషన్ సింగ్, కొత్తకొండ శ్రావణ్, పెద్ది శ్రీనివాస్, తోడుపునూరి శ్రీనివాస్, ఆడెపు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంకర్ మేఘనకి సన్మానం



- మేఘన దళిత జాతికే ఆదర్శం
- ప్రతి దళిత కుటుంబం ఒక ప్రభుత్వ ఉద్యోగం సాదించాలి
- దళితుల అభ్యున్నత కోసం పనిచేస్తా : తిప్పారపు సంపత్

**జమ్మికుంట, అక్టోబర్ 3( నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఎస్ జి టి ఫలితాలలో చెల్పూర్ కి చెందిన శనిగరపు మేఘన జిల్లా ప్రథమ ర్యాంకు సాధించి దళిత జాతి బిడ్డలకు ఆదర్శంగా నిలిచిందని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీస్, రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్ అన్నారు..హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబంలో పుట్టి డీఎస్సీ ఎస్ జి టి జిల్లా మొదటి ర్యాంకు సాధించిన శనిగరపు మేఘనకు ఘనంగా సన్మానించిన తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీస్, రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు ప్రతి కుటుంబంలో డిగ్రీలు,పీజీలు, చేసి గత పది సంవత్సరాల కాలంలో పూర్తిగా దళితులకు అన్యాయం జరిగి ఎంతోమంది దళితులు కూలీలుగా మారడం జరిగిందని అన్నారు.. కొంతమంది దళిత ఆణిముత్యాలు చదివే జీవితంగా పెట్టుకొని చదివి మేఘన లాంటి విద్యావంతులు డీఎస్సీలో మొదటి ర్యాంకు సాధించడం దళిత జాతికి ఎంతో గర్వకారణం అని దళితులు శనిగరపు మేఘనను ఆదర్శంగా తీసుకొని ప్రతి కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించే దిశగా మన ప్రయాణం ఉండాలని అన్నారు.. దళిత జాతి హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని నా జాతికి అన్యాయం జరగకుండా నిరంతరం పోరాట దిశగా ప్రయాణం ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి రవితేజ, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లావణ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు గణపతి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పుల్ల రాధా, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## వాణిజ్య పన్నుల శాఖలో పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

- మంత్రికి వినతి పత్రం అందించిన ముజాహిద్ హుస్సేన్ హుస్సేన్
- సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



**జమ్మికుంట,అక్టోబర్ 3 ( నినాదం న్యూస్):** హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటి శాఖ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు కు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో వాణిజ్య పనుల శాఖలో ప్రమోషన్ బదిలీలు వెంటనే చేపట్టాలని వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు తెలిపారు.. గత రెండు పిఆర్సిలు ఫైనాన్స్ క్లియరెన్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్2 ఉద్యోగుల క్రింద ప్రమోషన్ ఇవ్వాలని, ఏ సి టి ఓ లకు గేజిటెడ్ హోదా ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేఖ ఇవ్వటం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జేఏడీ సర్వీసెస్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని వెంటనే ఎ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా వచ్చినట్లు ప్రయత్నించాలని మొహమ్మద్ ముజాహిద్ విజ్ఞప్తి చేశారు.. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మీయొక్క సమస్యను పరిష్కరించడా నికి నా వంతు కృషి చేస్తానని టి సి టి ఎన్జీవో సంఘం నాయకులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు సంఘ నాయకులు జి ప్రభాకర్, పి ప్రవీణ్ కుమార్, జి శ్రీనివాస్, ఎం ఎం శర్మ, బి అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# వేరుశనగల్లో విటమిన్స్ ఎన్నో

- **శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను నాశనం**

వేరుశనగలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. ఒక గుడ్డులో ఉండే ప్రోటీన్ అందులో ఉంటాయి. ఒక గ్లాసు పాలలో ఉండే పోషకాలు ఉంటాయి. పల్లీల్లో మోనో ఇన్ శాట్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్ అధికంగా లభిస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను నాశనం చేస్తుంది. వేరుశనగల్లో ఎన్నో విటమిన్స్, న్యూట్రియంట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. పల్లీలు తినటం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో విటమిన్ బీ కాంప్లెక్స్, నియాచిన్, రిబోఫ్లోవిన్, థియామిన్, విటమిన్ బీ6, పెంటోథెనిక్ యాసిడ్ ఉంటాయి. ముఖ్యంగా చలికాలం వేరుశనగలు తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. జలుబు, దగ్గు తగ్గుతాయి. శ్వాస సంబంధిత సమస్యలు తొలగుతాయి. రోజూ గుప్పెడు వేరుశనగలు తినటం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. బాదాంలో ఉండే పోషకాలు ఇందులో ఉంటాయి. శరీరంలో రక్తహీనతను నివారిస్తుంది. పల్లీల్లో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఉపకరిస్తుంది. రోజూ 30 నుంచి 40 గ్రాముల పల్లీలు తింటే సరిపోతుంది. ఇది బరువు తగ్గేందుకు కూడా తోడ్పడుతుంది. ఆకలిని పోగొట్టి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. వేరుశనగలో ఉండే ఆరోగ్యకర కొవ్వులతో పాటు మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, కాపర్, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పల్లీల లో గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగిఉండటంతో మధుమేహ రోగులూ నిరభ్యంతరంగా వీటిని తీసుకోవచ్చు. పల్లీల్లో ఫైబర్ అధికంగా ఉండటంతో మలబద్ధకాన్ని నివారించడమే కాకుండా ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడతాయి. తీవ్ర వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. ఇక బెల్లంతో చేసే ఈ పల్లీ పట్టిలో ఐరన్, ఫైబర్, విటమిన్లు, మినరల్స్‌తో పాటు ఆరోగ్యకర కొవ్వులు, జింక్, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉంటాయి. కాబట్టి పల్లీ పట్టీలు తీసుకోవడం ద్వారా మంచి పోషకాలు శరీరానికి అంది ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. ముఖ్యంగా పల్లీ పట్టీలో ఉండే బెల్లం బాడీకి అవసరమైన ఐరన్‌ను అందిస్తుంది. వీటితో పాటు మీ డైట్?లో సమతులాహారం ఉండేలా చూసుకోవాలి.

# ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు

- **ఉసిరిలో మినరల్స్ పుష్కలం**



వచ్చేది ఉసిరికాయల సీజన్.. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. ఉసిరితో ఆరోగ్య సమస్యలు, చర్మ సమస్యలు, జుట్టు సమస్యలు తగ్గించుకోవచ్చు. ప్రాచీన కాలం నుంచి ఉసిరిని ఔషధంగా వాడుతున్నారు.. ఉసిరిని నేరుగా తిన్నా.. జ్యూస్ తాగినా ఆరోగ్యానికి చాలా మంచిది. ఉసిరిని సింపుల్‌గా సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఉసిరిలో విటమిన్ సీ,రీ కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ–కాంప్లెక్స్‌తోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయని నిపుణుల చెబుతున్నారు. ఉసిరి రోజు తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఉసిరిని ఎలా తీసుకున్నా శరీరానికి పోషకాలు అందుతాయి. అయితే ముఖ్యంగా ప్రతి రోజూ ఉదయం పరగడుపున ఉసిరి తినడం వల్ల మరింత బెటర్ అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి కాయ నమిలి తినడం వల్ల బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది. షుగర్ వ్యాధిని అదుపులో ఉంచేందుకు ఉసిరి దివ్యషధంగా పని చేస్తుంది. ఇందులో ఉండే క్రోమియం రక్తంలో చక్కెర స్థాయిన అదుపులో ఉంచేందుకు హెల్ప్ చేస్తుంది. అధిక బరువు తగ్గాలి అనుకునే వారు ఉసిరి తినడం వల్ల మంచి ఫలితాలు అందుకుంటారు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఉసిరిలో ఫైబర్ అనేది ఎక్కువగా లభిస్తుంది. ఇది త్వరగా ఆకలి వేయకుండా కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఉసిరిలో ఉండే పోషకాలు గట్ హెల్త్‌కి చాలా మంచి చేస్తుంది. మల బద్ధకం సమస్య, చెడు కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. కాబట్టి త్వరగా బరువు తగ్గుతారు. బెల్లీ ఫ్యాట్ కూడా కరుగుతుంది. ఉసిరి కాయ నమిలి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గునాలు, యాంటీ గ్లైసమిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంలో చక్కగా హెల్ప్ చేస్తుంది. ఉసిరి నమిలి తినడం వల్ల చర్మం, జుట్టు సమస్యలు కూడా కంట్రోల్ అవుతాయి. ముడతలు, మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం క్లియర్‌గా అవుతుంది. చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. ఉసిరి తినడం వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా, బలంగా తయారవుతుంది. జుట్టు రాలడం, చుండ్రు తగ్గుతుంది. కుదుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు కూడా నిగనిగలాడుతూ ఉంటుంది. ఉసిరి యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలతో వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది.

# చీప్‌గా చూడకండి

- **ఈ మూడు ప్రమాదకర రోగాలకు సూపర్ మెడిసన్**



డైలీ ఒక్క రెబ్బ తింటే ఔషధ గుణాలు అధికం గా ఉన్న వెల్లుల్లిని.. శతాబ్దాలుగా ఆయుర్వేద ఔషధంగా ఉపయోగిస్తున్నారు. వాస్తవానికి వెల్లుల్లి ఒక మసాలా దినుసు.. దీని వినియోగం ఆహార రుచిని పెంచుతుంది. అంతేకాకుండా శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పచ్చి వెల్లుల్లిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంపై చాలా సానుకూల ప్రభావం చూపుతుంది.. ఆయుర్వేదం ప్రకారం.. ప్రతిరోజూ ఒక రెబ్బ పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఈ రోజుల్లో ప్రబలంగా ఉన్న మూడు తీవ్రమైన వ్యాధుల చికిత్సలో వెల్లుల్లి వినియోగం ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. కొలెస్ట్రాల్, హై బీపీ, షుగర్.. వ్యాధుల నియంత్రణకు వెల్లుల్లి దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. పరగడుపున రోజూ ఒక వెల్లుల్లి రెబ్బను తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రోగనిరోధక శక్తి: వెల్లుల్లి రోగనిరోధక వ్యవస్థను బలపరిచే పోషకాలతో కూడిన ఆహారం. ఈ ఆహారంలో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, సెలీనియం పుష్కలంగా ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో 146 మంది వ్యక్తులతో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. రోజూ ఒక వెల్లుల్లి రెబ్బను తినే వ్యక్తులకు ఇన్‌ఫెక్షన్, జలుబు వచ్చే ప్రమాదం 63% తక్కువగా ఉంటుంది.

రక్తపోటు నియంత్రణ: బీపీని సాధారణీకరించడానికి వెల్లుల్లిని శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్నారు. పచ్చి వెల్లుల్లి నూనె తీసుకోవడం వల్ల బీపీని నార్మల్‌గా మార్చుకోవచ్చు. వెల్లుల్లిలోని అల్లిసిన్ సమ్మేళనం రక్తనాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ప్రయోగాత్మక, చికిత్సా ఔషధ పరిశోధన ప్రకారం వెల్లుల్లి సారం రక్తపోటును తగ్గిస్తుంది.

**కొలెస్ట్రాల్:** వెల్లుల్లిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ది జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన మెటా–విశ్లేషణలో వెల్లుల్లిని తినే వ్యక్తులు కొలెస్ట్రాల్ తక్కువ స్థాయిలను కలిగి ఉన్నారని కనుగొన్నారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వెల్లుల్లి వినియోగం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనం శరీరంలోని టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి రక్తపోటును నియంత్రిస్తుంది. తలనొప్పికి చికిత్స చేస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్.. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి కాలేయానికి సహాయపడుతుంది.

# ఆలివ్ నూనె ఇలా తీసుకుంటే ఒంట్లో కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది



రోజూ అరచెంచా ఆలివ్‌నూనె ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని హార్వర్డ్ విశ్వ విద్యాలయం తాజా అధ్యయనంలో తేలింది. ఆలివ్ నూనెలో ఆరోగ్యకరమైన కొవ్వులు, మోనోశాచురేటెడ్ బెల్లీ ఫ్యాట్ వంటివి అధిక బరువును తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సరైన మోతాదులో ఆలివ్ నూనెను ఉపయోగిస్తే, మీరూ సులభంగా బరువు తగ్గవచ్చు. ప్రతి రోజూ ఉదయం ఒకటి నుండి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల ఊబకాయం తగ్గుతుంది. ఆలివ్ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా అధికంగా ఉంటాయి. ముఖ్యంగా శరీరంలో దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది క్యాన్సర్, అల్జీమర్స్, గుండె జబ్బులు, మధుమేహం, ఆర్థరైటిస్ వంటి వ్యాధులను కూడా నయం చేస్తుంది. ఆలివ్ ఆయిల్ చర్మ తేమకు మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఆలివ్ ఆయిల్‌లోని విటమిన్ ఎ, ఇ, ఫ్యాటీ యాసిడ్స్ మీ చర్మంపై ముడతలను నివారిస్తాయి. అలాగే, ఆలివ్ ఆయిల్‌లోని పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు మీ శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇందుకోసం రోజూ ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ తాగడం అలవాటు చేసుకోండి.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# రూ.90 షేర్ ధరతో ఐపీఓకు ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ

- **కొనుగోలుకు నాలుగు రోజులే గడువు**
- **ఐపీఓల్లో తక్కువ పెట్టుబడితో అధిక లాభం**



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు ఇటీవల కాలంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారాయి. పెరుగుతున్న ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్థిరమైన ఆదాయ పథకాల్లో కాకుండా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి వారు కొత్తగా వచ్చిన పలు కంపెనీల ఐపీఓల్లో తక్కువ పెట్టుబడితో అధిక లాభం ఆర్జించవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. తాజాగా ప్రముఖ కంపెనీ అయిన గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ ఐపీఓ ప్రైస్ బ్యాండ్ రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.92 నుంచి రూ. 95 వరకు నిర్ణయించారు. గరుడ కన్‌స్ట్రక్షన్ ఐపీఓ అక్టోబర్ 1 నుంచి కొనుగోలుదారులకు అందుబాటులో ఉంది. ఈ ఐపీఓ కొనుగోలు అక్టోబర్ 10న ముగుస్తుంది. గరుడ కన్స్ట్రక్షన్ ఐపీఓ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు అక్టోబర్ 7 సోమవారం జరగనుంది. ఈ నేపథ్యంలో గరుడ ఐపీఓలో పెట్టుబడికి సంబంధించిన విషయాలను ఓ సారి తెలుసుకుందాం. గరుడ కన్‌స్ట్రక్షన్స్ ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ల ముఖ విలువ కంటే 18.40 రెట్లు, క్యాప్ ధర ఈక్విటీ షేర్ల ముఖ విలువ కంటే 19 రెట్లు ఎక్కువగా ఉంటుంది. ప్రైస్ బ్యాండ్ ఎగువ ముగింపులో కంపెనీకి 2024 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎస్ ఆధారంగా ప్రైస్–టు–ఎర్నింగ్స్ రేషియో సగటు పరిశ్రమతో పోలిస్తే 19.51 రెట్లు ఎక్కువగా ఉంది. అలాగే ప్రైస్ బ్యాండ్ దిగువ ముగింపులో 18.89 రెట్లు ఉంది. పీర్ గ్రూప్ పీ/ఈ నిష్పత్తి 27.58 రెట్లుగా ఉంది. గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపీఓ పబ్లిక్ ఇష్యూలో 50 శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు (క్యూఐబీ), నాన్–ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు (ఎన్ఐఐ) 15 శాతం కంటే తక్కువ కాకుండా 35 శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. ఆఫర్ రిటైల్ పెట్టుబడిదారుల కోసం రిజర్వ్ చేశారు. గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపీఓలో 1.83 కోట్ల కొత్త ఈక్విటీ షేర్లు ఉన్నాయి. అలాగే ప్రమోటర్ పీకేహెచ్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా 95 లక్షల ఈక్విటీ షేర్ల విక్రయానికి ఆఫర్ ఉంది. తాజా ఇష్యూ నుంచి సేకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి మరియు సంభావ్య అకర్బన సముపార్జనలతో సహా సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఈ ఇష్యూకు సంబంధించిన ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ కార్వీస్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్ట్రార్ లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పోటీలో ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్‌కు యుద్ధ భయాలు

- **ఒక్కరోజే 11,00000 కోట్లు హాంఫట్**
- **స్టాక్ మార్కెట్లను యుద్ధ భయం వెంటాడుతోంది**



పశ్చిమాసియాలో నెలకున్న ఉద్రిక్తతలతో ఆసియా మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. గురువారం స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 1700లకు పైగా పాయింట్ల నష్టంతో ట్రేడవ్వగా.. నిఫ్టీ 500 పైగా పాయింట్లు కోల్పోయింది. టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ షేర్లు భారీ నష్టాల్లో ట్రేడయ్యాయి. స్టాక్ మార్కెట్ సమయం ముగిసే నాటికి.. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.11 లక్షల కోట్లు ఆవిరయ్యారు. ఒక్కరోజే ఇంత మొత్తంలో స్టాక్ మార్కెట్ పడిపోవడంతో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు. మశ్చిమాసియాలోని ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు మదుపర్లలో నెలకొన్నాయి. ముడి చమురు ధరలు పెరగడం ఇన్వెస్టర్ల భయానికి మరో కారణం. ఇన్నాళ్లు 70–71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

**సమయం ముగిసే నాటికి..**

స్టాక్ మార్కెట్ల సమయం ముగిసే నాటికి మధ్యాహ్నం 3:30 గంటలకు .. సెన్సెక్స్ 1,729 పాయింట్లు.. 2.05% క్షీణించి 82,536 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 529 పాయింట్లు 2.05% క్షీణించి 25,266 వద్ద ట్రేడవుతోంది.. బ్యాంక్ నిఫ్టీ 1,086 పాయింట్లు 2.05% పడిపోయి 51,836 ట్రేడ్ అయింది. ఇదిలాఉంటే.. ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబీ కఠినతరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. చైనా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయన్న ఆందోళనలు నెలకున్నాయి.

**ఇరాన్.. ఇజ్రాయెల్ యుద్ధంతో..**

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం భయాల మధ్య.. స్టాక్ మార్కెట్లు మరికొన్ని రోజులు ఇలానే ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాగా.. హిజ్బుల్లా హసన్ నస్రల్లా హత్యకు ప్రతీకారంగా అక్టోబర్ 1న ఇరాన్ ఇజ్రాయెల్‌పై దాదాపు 200 క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల అనంతరం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగాయి. ఇజ్రాయెల్ కూడా.. తమ పై దాడి చేసిన వారిని వదిలిపెట్టమని.. ఇరాన్ మూల్యం చెల్లించక తప్పదని ప్రతిజ్ఞ చేసింది.. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# దీపావళికి గుడ్ న్యూస్ వస్తుందా?

- **కేంద్రం ప్రకటనపై ఉద్యోగుల భారీ ఆశలు..**



మన జీవన వ్యయాలు, ఖర్చులు ఏటేటా మారుతూ ఉంటాయి. పెరుగుతున్న ఖర్చులు, వివిధ అవసరాలకు అనుగుణంగా ఈ మార్పులు వస్తాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల జీతాల విషయంలో కూడా పెరుగుదల ఉంటుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏటా డియర్నెస్ అలవెన్స్ (డీఏ)ను ప్రకటిస్తారు. ఉద్యోగుల జీవనం వ్యయంలో ద్రవ్యోల్బణం లోటును పూడ్చడానికి దీన్నిపెంచుతారు. ఇది ఆ ఉద్యోగి వేతనంలో కలిసి ఉంటుంది. సాధారణంగా ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి డీఏను సర్దుబాటు చేస్తారు. ఏటా అక్టోబర్ లో పెంపు ప్రకటన విడుదల అవుతుంది. ఈ విషయంపై కేంద్రం చేసే ప్రకటన కోసం ఉద్యోగులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**ఎంత పెరుగుతుందంటే..**

కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోయినా డీఏ పెంపుపై అనేక హల్ చల్ చేస్తున్నాయి. వాటి ప్రకారం దీపావళికి ముందు డీఏ పెంపు వార్త వెలువడే అవకాశం ఉంది. ఈసారి 3 నుంచి 4 శాతం పెంచుతారని భావిస్తున్నారు. ఆ ప్రకారం నెలకు రూ.18 వేల బేసిక్ వేతనం కలిగిన ఎంట్రీ లెవల్ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగికి నెలకు రూ.540 నుంచి రూ. 720 మధ్య పెరిగే అవకాశం ఉంది. అంటే ఒక ఉద్యోగి మొత్తం జీతం నెలకు రూ.30 వేలు వస్తూ.. అతడి మూల వేతనం రూ.18 వేలు ఉంటే ప్రస్తుతం అతడు రూ.9వేలు డీఏ పొందుతుంటాడు. కేంద్ర ప్రభుత్వం మూడు శాతం డీఏ పెంచితే 9,540, నాలుగు శాతం పెంచి 9720 డీఏ అందుతుంది.

**ఏడాదికి రెండుసార్లు..**

సాధారణంగా ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ ఇస్తారు. వీటిని ఏడాదికి రెండు సార్లు పెంచుతారు. ప్రస్తుతం కోటి మంది కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పింఛన్ దారులు 50 శాతం డీఏ పొందుతున్నారు. 2024 మార్చిలో కేంద్రం 4 డీఏను పెంచింది. ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్?లోని 12 నెలవారీ సగటు పెరుగుదల శాతం ఆధారంగా డీఏ, డీఆర్ పెంపుదలను సమీక్షిస్తారు. ఉద్యోగి ప్రాథమిక జీతంపై డీఏను లెక్కకడతారు. ఈ సమయంలో ఏ ఇతర భత్యం చేర్చబడదు.

**8వ పే కమిషన్..**

ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి పే కమిషన్ (వేతన సంఘం)ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న 7వ వేతన సంఘం 2014 ఫిబ్రవరిలో ఏర్పాటైంది. ఈ కమిషన్ సిఫార్సులను 2016 జనవరి 1 నుంచి అమలు చేశారు. ఈ సంఘం ఇప్పటికి దాదాపు పది ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో 8వ పే కమిషన్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయనే వస్తున్నాయి. అయితే దీని ఏర్పాటుకు సంబంధించి స్పష్టత మాత్రం రాలేదు. 2024–25 కేంద్ర బడ్జెట్ లో 8వ పే కమిషన్ ప్రకటించలేదు. ఆ తర్వాత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో మాట్లాడుతూ 8వ పే కమిషన్ ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదని స్పష్టంగా తెలిపారు.

**మరింత పెరిగే అవకాశం..**

8వ పే కమిషన్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులు జీతాలు మరింత పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కనీసం వేతనం 1.92 ఫిట్ మెంట్ ఫ్యాక్టర్ తో రూ.34,560కి చేరుతుంది. కనీస పెన్షన్ కూడా రూ.17,280గా మంజూరు చేస్తారు. 7వ వేతన సంఘం సమయంలో 2016 లో జీతాలను 14.27 శాతానికి పెంచారు. అంతకు ముందుకు 6వ వేతన సంఘం సమయంలో 2006లో భారీగా 54 శాతం పెరిగాయి.

## గాయత్రి జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు




**పెద్దపల్లి,అక్టోబర్ 03(నినాదం):**
స్థానిక గాయత్రీ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు గురువారం అంబరాన్నంటాయి.ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థినులు బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత,తెలంగాణకు ఉన్న అనుబంధాన్ని,పూల యొక్క విశిష్టతను తెలియ చేశారు.ఈ బతుకమ్మ సంబరాల్లో గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని,విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో అలరించారు.

## ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

**-కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 3(నినాదం న్యూస్ ):**
అనుమతిలేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్. ఆర్. ఎస్.) దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సర్వే బృందాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. క్రింద వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు శిఖం, వాగులు, ప్రభుత్వ భూములు, రైల్వే లైన్ సమీపంలో ఉన్న ప్లాట్ల రికార్డులు పరిశీలించాలని, కోర్టు కేసు ఉన్న ప్లాట్ల వివరాలను దరఖాస్తుల వివరాలను పరిశీలించి సంబంధిత అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే బృందాలు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, దరఖాస్తుదారుడి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూఇన్స్పెక్టర్ లు , నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాపర్ వైర్ దొంగల ముఠా గుట్టు రట్టు

**-వివరాలను వెల్లడించిన ఏసిపి కృష్ణ**



**సుల్తానాబాద్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్):**
కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతూ వచ్చిన డబ్బు తో జలసాలు చేస్తూ జీవనం సాగిస్తున్న దొంగల ముఠాను సుల్తానాబాద్ పోలీసులు అదుపు లో కి తీసుకున్నారు. గురువారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆవరణలో ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో పెద్దప ల్లి ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ,గత కొన్ని నెల లుగా పెద్దపల్లి మంచిర్యాల భూపాల్ పల్లి జిల్లా లలో ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ వైరు చోరీల కు పాల్పడే మూటగా ఏర్పడి మండల కేంద్రం లోని శాస్త్రి నగర్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమనించిన నిందితులు సెప్టెంబర్ 23 తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తాళా లు వేసి ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమ నించి వెనుక వైపు కిటికీ రాడ్లను యాక్సిడ్ బ్లేడ్ తో కట్ చేసి లోపలికి ప్రవేశించి లోపల ఉన్న 3 00 కేజీల కాపర్ వైర్లను సంచులలో నింపుకొని ఆటోలో పారిపోయారని పేర్కొన్నారు.సీఐ సు బ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ బృందం దొంగల కోసం సిసి కెమెరాల ఆధారంగా గాలింపు చేపట్టి, పసుపులేటి శ్రీనివాస్, షాపు వద్ద 250 కేజీల కాపర్ అమ్మడంతో లక్ష రూపా యలు రాగా వాటిని నిందితులు పంచుకున్నా రని అని చెప్పారు. నిందితులు అందరూ మందమర్రికి చెందిన వారుగా పేర్కొన్నారు.

## బీహార్ వలస కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

**-బొంకురి కైలాసం, అంబాల నరేష్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 3 (నినాదం న్యూస్ ) :**
సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే గేటు వద్ద రాణి అండ్ కో గోదాం లోఇటీవల కాలంలో బీహార్ కు చెందిన వలస కార్మికుడి మృతి చాలా విచారక రమని దళితలేబర్ కార్మిక సంఘం అధ్యక్షులు బొంకురి కైలాసం ప్రధాన కార్యదర్శిఅంబాల నరే ష్ అన్నారు. గురువారం పెగ్గ గోదాంలో వారు మాట్లాడుతూ పొట్ట కోటి కోసం బీహార్ నుండి ఇక్కడికి వచ్చి వెట్టిచాకిరి చేస్తున్న బీహార్ వలస కార్మికుడుమృతి చెందినవారి కుటుంబానికి ఇం తవరకు న్యాయం చేయక పోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.ఇటీవల కాలంలో వలస కార్మి కులు మరణిస్తే వారి శవం కూడా వారి సొంత రాష్ట్రానికి తీసుకుపోయి అంత్యక్రియలు చేసే పరిస్థితులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. గో దాములలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరు వైందని వారికి ఇన్సూరెన్స్ కానీ వారి కుటుంబా నికి భద్రత కానీ లేని పరిస్థితి ఉందని 24 గంట లు వెట్టిచాకిరి చేయించడమే యాజమాన్యానికి తెలుసని వారి సాధకబాధకాలు పట్టించుకో క పోవడం దారుణమన్నారు. బీహార్ వలస కార్మి కుడు రాణి అండ్ కో గోదాంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి కనీసం నష్టపరిహారం కూడా చెల్లించక పోవడం ఎంతవరకు సమం జసం అని వారు ప్రశ్నించారు.పనికి తగ్గ సమాన వేతనం ఇవ్వకపోగా వారితో వెట్టిచాకిరి చేపిస్తూ యాజమాన్యం లక్షలాది రూపాయలను ఆర్జిస్తు న్నారని ఆరోపించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాణి అండ్ కో గోదాం యాజమా న్యానిదేనని వారు హెచ్చరించారు. ఇ ప్పటికైనా కార్మికుని కుటుం బాన్ని ఆదుకొని వారి కుటుంబానికి నష్టపరిహా రం చెల్లించాలన్నారు.

# సామర్థ్యం పెంపు.. ప్రతిభకు గుర్తింపు






**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 03 ( నినాదం న్యూస్):** పోలీస్ అధికారులు, సిబ్బందికి నైపుణ్య సామర్థ్యం పెంచేందుకు, ప్రతిభ గుర్తించేందుకు డ్యూటీ మీట్ ఎంతగానో ఉపకరిస్తుందని రామగుండం సిపి శ్రీనివాస్ తెలిపారు.కాళేశ్వరం జోన్ పరిధిలోని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ అధికారులకు గురువారం డ్యూటీ మీట్ నిర్వహించారు. పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలోని అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి గా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రెట్ , అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్ అంశాలుంటాయన్నారు. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీకి సంబంధించిన అంశాలుంటాయన్నారు డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ , పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 14 నుండి 18 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేస్తామని తెలిపారు. సైంటిఫిక్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేం దుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అలాగే పోలీసు నైపుణ్యాలను ప్రదర్శనకు అవకాశం కలుగుతుందన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి అవగాహన కలుగుతుందన్నారు. పరస్పరం ఆలోచనలు పంచుకునే వేదిక వుతుందన్నారు . అనుభవం, వృత్తిపరమైన సామర్థ్యం మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారంతా తమ అత్యుత్తమ ప్రదర్శనను చాలాలన్నారు. ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారుఈ కార్యక్రమంలోమంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ములుగు ఎసిపి రాములు , ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ లు, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ లు, పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- 5 రోజులలో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి
- పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని అక్టోబర్ 3( నినాదం న్యూస్):**
గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ధర్యాపూర్ గ్రామాన్ని సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించి పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను పరిశీలించి ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను తెలుసుకు న్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబా టులో ఉంచుకోవాలని అధికారు లకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందిం చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి హోదానే బ్రస్టు పట్టిస్తున్న కొండా సురేఖ

- తక్షణమే కాంగ్రెస్ నుంచి మంత్రిని బర్తరఫ్ చేయాలి
- కేటీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- నియోజక వర్గ ఇన్చార్జి ఉష



**పెద్దపల్లి,అక్టోబర్ 03(నినాదం న్యూస్):**
మంత్రి హోదానే బ్రస్ట్ పట్టించిన మంత్రి ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని పెద్దపల్లి నియోజక వర్గ ఇంచార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పైన చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా ఆందోళన చేపట్టారు.దాసరి ఉష మాట్లాడుతూ,ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటుంటే మంత్రి కేటీఆర్ ను నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరి కాదన్నారు.కేటీఆర్ కు మంత్రి కొండ సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మన తెలంగాణ అభివృద్ధి విషయాలు మాట్లాడుకోవాలి కానీ అలాంటివి ఏమీ లేకుండాప్రతిపక్షం నాయకుల పైన బురుద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.కేటీఆర్ పై మరోమారు తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.పేదల ఇళ్ల ను కూలుస్తున్న హైడ్ర కు వ్యతిరేకించిన బి.అర్.ఎస్.పార్టీ పోరాటం చేస్తుంటే దాన్ని దారి మళ్లించేందుకే మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని చూస్తున్నారన్నారు.ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎ ఒక్కటి నెరవేర్చలేకపోయారని,మోసపూరిత వాగ్దానాలతో,అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీలపై కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు.బతుకమ్మ పండుగకు 2 చీరల చొప్పున అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చెయ్యడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి,తెలంగాణ జాగృతి నాయకుడు భూమేష్,బి.ఆర్.ఎస్.నాయకులు విన్ భీరం రవి, గాజుల రమేష్,అజీమ్,పల్లె రాకేష్, మహేష్,సతీష్,బి.ఆర్.ఎస్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్ అక్టోబర్ 3(నినాదం న్యూస్ ):**
దేశ వ్యాప్తంగా జరుగుతున్న వివిధ పద్ధతులలో, ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-హైదరాబాద్ ఏ.జి.ఎం. రాధిక భరత్ లతో కలిసి అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు ఆర్థిక మోసాలు, నగదు రహిత లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పద్ధతులను జరిగే ఆర్థిక మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి, మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లకు ఎట్టి పరిస్థితులలో స్పందించకూడదని, మన బ్యాంకు ఖాతా వివరాలు, ఎ. టి. ఎం. కార్డు, పిన్ నెంబర్ వివరాలు ఇతరులకు తెలుపకూడదని, వాటి వివరాలు ఎక్కడ వ్రాసి ఉంచకూడదని అన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందడంతో, సాంకేతికతను వినియోగించుకుని మోసాలు కూడా వేగంగా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలు తాము నగదు ఆన్ లైన్ లో బదిలీ చేసే సమయంలో లబ్ధిదారుల వివరాలు సరిచూసుకొని పంపించాలని, పాస్ వర్డ్, ఓ.టి.పి. వివరాలు ఇతరులకు చెప్పకూడదని తెలిపారు. ఆర్థిక మోసానికి గురైనట్లయితే వెంటనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో తెలియపరచాలని, సమీప బ్యాంకుకు వెళ్లి వెంటనే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వివిధ రకాల ఆర్థిక మోసాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ.జి.ఎం. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి



**సుల్తానాబాద్,అక్టోబర్ 03 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని ఒకటో వా ర్డు శ్రీరాములపల్లిలో గల గోపాల్రావుకుంట మత్త డి ధ్వంసం చేసి,అక్రమంగా తూము ద్వారా నీటి ని ఖాళీ చేసినవ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సు ల్తానాబాద్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘా నికి చెందిన మత్స్యకారులు అధ్యక్షుడు కలవల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కో య శ్రీహర్షకు,సుల్తానాబాద్ తహసిల్దార్ మధు సూదన్ రెడ్డి,ఇరిగేషన్ జూనియర్ అసిస్టెంట్ స్వర్ణలత లతోపాటు సుల్తానాబాద్ పోలీస్ కా ర్యాలయంలో ఎస్సై శ్రావణ్ కుమార్ లకు ఫిర్యా దు చేశారు. సుగ్లాంపల్లికి చెందిన చొప్పరి మధు రయ్య గత కొన్ని సంవత్సరాలుగా కుంటలోని నీరు అక్రమంగా ఖాళీ చేయడం తోపాటు ఇష్టా నుసారంగా భూమిని చదును చేసి వ్యవసాయం చేస్తున్నాడు.గతంలో లాగే మంగళవారం రోజు నిండు కుండలా ఉండి మత్తడి ప్రవహించిన కుం టను బుధవారం బుధవారం రోజు చొప్పరి మ ధురయ్య అక్రమం గా తూము ద్వారా కుంట లో ని నీరు అంతా ఖాళీ చేశారు.ఈ కుంట పై ఆధా రపడి దాదాపు 300 కుటుంబాలు చేపల పెంప కం చేపట్టి జీవనోపాధిపొందుతున్నాయి.అక్ర మంగా నీటిని ఖాళీ చేయడంతో మత్స్యకారు లు ఉపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చే శారు. కుంటలోని నీరు ఖాళీ చేసి మత్స్యకారుల పొట్ట కొట్టిన వ్యక్తిపై తగు చర్యలు తీసు కోవాల ని మత్స్యకారులు ప్రభుత్వ అధికారులు కోరా రు. మత్స్య పారిశ్రామిక స హకార సంఘం అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, ఉ ప అధ్యక్షులు పాల్గొన్నారు.

## మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని అక్టోబర్ 3( నినాదం న్యూస్):**
ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇంటింటికి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఫోటో కి పాలాభిషేకం నిర్వహించారు. హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ నాయకులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

**మంథని అక్టోబర్ 3( నినాదం న్యూస్):**
ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి మానేరు వాగు వద్ద గుర్తుతెలియని ఆడ మహిళ మృతదేహం లభ్యమైనట్లు ముత్తారం ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం ఖమ్మంపల్లి పంచాయితీ సెక్రెటరి సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి మహిళా మృతదేహాన్ని పరీక్షించగా మృతదేహం 50 నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఉండి పూర్తిగా కుళ్ళిన స్థితిలో ఉండి ఒంటిపై ఎర్ర చీర ఎర్ర జాకెట్టు ధరించి శవము గుర్తు పట్టకుండా ఉన్నట్లు వారు తెలిపారు. ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహం ఫోటోలను పోలీస్ స్టేషన్లో పొందుపరచి ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే ముత్తారం పోలీసు వారికి సమాచారం ఇవ్వగలన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



**మంథని టౌన్ అక్టోబర్ 03 (నినాదం న్యూస్):**
మంథని మున్సిపల్ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు కింద మున్సిపల్ కమీషనర్ మనోహర్ తో కలిసి చైర్ పర్సన్ గురువారం మంథని లోని పలు నివాసాలకు వెళ్లి వివరాలను నమోదు చేశారు. సామాన్య ప్రజలకు సాధ్యమైనంత మేలు చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకొస్తోందని వెల్లడించారు. అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ కార్డుల జారీలో పొరపాట్లకు తావులేకుండా, కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వి.కె రవి,గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్ మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## దుబ్బపల్లిలో ఇంటింటికి డిజిటల్ కార్డు సర్వే

**-లాంఛనంగా ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టు సర్వే**



**సుల్తానాబాద్, అక్టోబర్ 03 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న ఫ్యామి లీ డిజిటల్ కార్డు సర్వే గురువారం సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామంలో పైలట్ ప్రాజె క్టుగా తీసుకొని సర్వే ఎం పీడీవో దివ్యదర్శనరావు ఆధ్వర్యంలో లాంఛనం గాప్రారంభించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ఒక గ్రామం లేదా ఒక వార్డులో పైలట్ సర్వే ప్రా రంభించాలన్న ఆదేశాల మేరకు దుబ్బపల్లి గ్రా మంలో ఇంటింటికి తిరిగి ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే చేశారు.ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,జిల్లా పంచాయతీ అధికారి వీర బు చ్చయ్య సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వేను ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని ఏ ఒక్క ఇంటిని వదిలివేయద్దని సూ చించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఇంటి వివరా లతో పాటు వారి స్థితిగతులకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని ఫ్యామిలీ డిజిట ల్ సర్వేనుపైలెట్ ప్రాజెక్టుగాతీసుకొని క్షేత్రస్థాయి లో నిర్వహిస్తు న్నారని సంబంధిత అధికారులు కచ్చితంగా ఇంటింటి సమాచారాన్ని నమోదు చే యాలని పిలుపునిచ్చారు. వారి వెంట ఎంపీడీ వో దివ్య దర్శనం రావు తో పాటు పంచాయతీ కార్యదర్శి సర్వే అధికారులు, గ్రామ ప్రజలు పా ల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం

- వీధి వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన పట్టణ సీఐ
- పార్కింగ్ ప్లేస్ లోనే వాహనాలను పార్కింగ్ చేయాలి.
- పట్టణ సీఐ వరగంటి రవి.



**జమ్మికుంట, అక్టోబర్ 3(నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారిపై వీధి వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా దుకాణాలు పెడుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని ఇకపై అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వీధి వ్యాపారులకు సిఐ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గాంధీ చౌరస్తా నుండి ఫ్లై ఓవర్ వరకు రోడ్డుకు ఇరువైపులు ఉన్న హోల్ సేల్ షాపుల ముందు చిరు వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా దుకాణాలు పెడుతూ అటు షాపు యజమానులకు ఇటు వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇకపై ట్రాఫిక్ రూల్స్ విస్మరించి ఎవరైనా రోడ్డును ఆక్రమించుకొని షాపులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. అంతేకాకుండా ఏ షాపు ముందైతే చిరు వ్యాపారులు తమ అడ్డా పెట్టుకొని వ్యాపారం చేసుకుంటున్నారు వారు పోలీసులు సూచించిన స్థానంలో కాకుండా రోడ్డుపైకి వచ్చి షాపు పెట్టుకుంటే దుకాణ యజమాని పై కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. పట్టణంలో ప్రతిరోజు ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని వ్యాపారులు అర్థం చేసుకొని వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా సహకరించి వ్యాపారం చేసుకోవాలని సూచించారు. చిరు వ్యాపారులపై మాకు ఎలాంటి కోపం లేదని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మీరు వ్యాపారం చేసుకుంటే మాకేం సంబంధం లేదని అలా కాదని ఇష్టరాజ్యాంగా పార్కింగ్ చేసి తమ తోపుడు బండ్లను రోడ్డుపైకి వచ్చే విధంగా పెడితే మాత్రం కచ్చితంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. మీరు జీవనోపాధి పొందుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మరోమారు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఆరోగ్యం పలువురు షాపుల యజమానులు వీధి వ్యాపారులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికులకు బయోమెట్రిక్ హాజరు తప్పకుండ తీస్కోవాలి

## సమీక్షా సమావేశం నిర్వహించిన కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్




**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం న్యూస్ ):** నగరంలో పారిశుధ్యం పనులను మరింత మెరుగ్గా చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం రోజు పారిశుధ్య విభాగం ఎస్ ఐలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పారిశుధ్య పనులను ఇంకా మెరుగుపరచడం, చెత్తను వంద శాతం డోర్ టూ డోర్ తడి పొడి చెత్తను సేతరించడం, ట్రేడ్ లైసెన్స్ పూర్తి చేసి కలెక్షన్ చేయడం, సెగ్రిగేషన్ ప్రక్రియ పై ప్రజల్లో అవగాహన పర్చడం, ప్రతి రోజు పారిశుధ్య కార్మికులకు బయోమెట్రిక్ హాజరు తీస్కోవడం, ప్లాస్టిక్ నివారణ పై చర్యలు తీసుకోవడం, డీఆర్ సీసీ ల నిర్వాహణ తదితర అంశాల పై అధికారులతో చర్చించి సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ,నగర పరిశుభ్రతను మరింత మెరుగు పర్చేలా ఎస్ఐలు చర్యలు తీస్కోవాలన్నారు. ప్రతి రోజు ఉదయమే కార్మీకులతో సహా ఎస్ఐలు జవానులు విధుల్లో ఉండాలని ఆదేశించారు. కార్మీకుల బయోమెట్రిక్ హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తీస్కోని డైలీ రిపోర్ట్ అందించాలని కోరారు. వచ్చే ఫిర్యాదుల పట్ల స్పందించి ముందుగా ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రతి రోజు డివిజన్‌లలో డోర్ టూ డోర్ స్వచ్ఛ ఆటో వాహనాలు, రిక్షాలు, ట్రాక్టర్లు తిరిగి తడి పొడి చెత్తను 100 శాతం సేకరించాలన్నారు. సెగ్రిగేషన్ అయిన చెత్తను మాత్రమే స్వీకరించాలని ప్రజలకు చెత్తను వేరు చేసి అందించేలా అవగాహన పరచాలన్నారు. ట్రైడ్ లైసెన్స్ పై దృష్టి పెట్టి ప్రతి షాప్ నుండి ట్రైడ్ లైసెన్స్ కట్టించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ట్రెడ్ లైసెన్స్ కలెక్షన్స్ పూర్తి చేయాలని కోరారు. నగరంలో ప్లాస్టిక్ వాడకుండ ప్రత్యేక చర్యలు చేపట్టి ప్లాస్టిక్ కవర్ల వాడకం పై తనిఖీ చేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండ చర్యలు తీస్కోవాలని కోరారు. నగరంలో డిఆర్ సీసీ సెంటర్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని పొడి చెత్తకు సంబంధించిన వస్తువులను డీఆర్ సీసీ లకు తరలించేలా చర్యలు తీస్కోవాలని కోరారు. నగరంలో ప్రతి డివిజన్ లో పారిశుధ్య పనులు ఇంకా మెరుగ్గా జరగాలన్నారు. కలెక్షన్ పాయింట్లు, రోడ్ల పై చెత్త లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ సువార్త, ఎస్సైలు వెంకన్న, గట్టు శ్రీనివాస్, శ్రీధర్, నర్సోత్తం రెడ్డి, మహేంధర్, శ్రీనివాస్, సానిటేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# మహిమాన్వితం మహాశక్తి ఆలయం

- ఘనంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొలిరోపు బాలాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవార్లు
- నిత్యం వేలాది మంది దర్శించుకునేలా ఏర్పాట్లు
- ఉదయం నుండి అమ్మవారి సేవలోనే మంత్రి బండి సంజయ్




**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం న్యూస్):** కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయంలో నేటి నుండి శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈరోజు వేలాది మంది భక్తులు 9 రోజులపాటు 'భవానీ దీక్ష' చేపట్టేందుకు మహాశక్తి అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. భవానీ మాలాధారులై అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఊహించని రీతిలో మహిళలు, బాలికలు కూడా పెద్ద సంఖ్యలో భవానీ దీక్ష తీసుకోవడం విశేషం. ఖర్చుతో పనిలేకుండా, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే భవానీ దీక్ష తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా, హుండీ లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపడుతున్న వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల తొలి రోజైన గురువారం నాడు కనీవినీ ఎరగని రీతిలో అమ్మవారి ఆలయానికి జనం పోటెత్తారు. ఒకవైపు జన సందోహం... మరోవైపు భవానీ దీక్షాపరులతో కరీంనగర్ మహాశక్తి ఆలయం పోటెత్తింది. తొలి రోజు బాలాత్రిపుర సుందరి అవతారంలో ముగ్గురు అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. మహిమాన్వి తమైన మహాశక్తి ఆలయాన్ని దర్శించుకుని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు రాష్ట్రం నలువైపుల నుండి తరలివస్తున్నారు. భక్తులతో మహాశక్తి ఆలయం జన సందోహంగా మారింది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం ఉదయం నుండి రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవారి ఆలయంలోనే గడుపుతున్నారు. వేలాదిగా తరలివస్తున్న భక్తులను కలుస్తూ వారి విజాపలను స్వీకరిస్తు న్నారు. భవానీ భక్తులతో కలిసి బాలా త్రిపుర సుందరి అవతార రూపంలో దర్శనమిస్తున్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో నేటి నుండి ప్రారంభమైన శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు విజయ దశమి వరకు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి.మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం నుండి రాత్రి పొద్దుపోయే వరకు భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి జరిగే దాండియా కార్యక్రమాలు హైలైట్ గా నిలవనున్నాయి. మహిళలు, చిన్నారులు వేల సంఖ్యలో వచ్చి రాత్రిపొద్దుపోయే వరకు దాండియా ఆడుతూ ఆలయానికి వచ్చే భక్తులందరినీ అలరించనున్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**






**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 3 (నినాదం న్యూస్ ):** అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్.) కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిత్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లోగల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్రావు,పట్టణ ప్రణాళిక అధికారి, డిటిసిపి. అధికారి బి.సంపత్,నీటి పారుదల శాఖ ఎఈలతో ఎల్‌ఆర్‌ఎస్. దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితినిపరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం,వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తు సంబంధిత ప్లాట్ ఈ అంశాల పరిధిలో ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం దరఖాస్తును తిరస్కరించి దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని తెలిపారు. అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరకాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా వాళ్లను టార్గెట్ చేయడం ఫ్యాషన్

**మండిపడ్డ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ**



తెలంగాణ మంత్రి కొండా సురేఖ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు. బాధ్యతగల పదవిలో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. మంత్రిగా కొండా సురేఖకు ఏం తెలుసో తెలీదో గానీ.. ముందు గైడ్ లైన్స్ ఫాలో కావాలని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ సినిమా ఇండస్ట్రీలో వారిని టార్గెట్ చేసి మాట్లాడటం తమాషా అయిపోయిందంటూ మండిపడ్డారు. చిత్ర పరిశ్రమ, అందులో పని చేసే వారంటే ఎందుకు అంత చులకన అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటివి రిపీట్ కాకుండా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మరో దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఘాటుగా స్పందించారు. 'అక్కినేని నాగార్జున కుటుంబం పై కొండా సురేఖ మాట్లాడిన తీరు చాలా బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం సినిమా వారిని టా÷-గ్గ÷ట్ చేయడం శోచనీయం. రాష్టాల్లో్ల ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా మేమున్నామంటూ మొదటగా ముందుకు వచ్చే సినిమా వారిని చులకన చేస్తూ మాట్లాడటం తప్పుడు సంప్రదాయం. సురేఖ గారు ఇది మొదలెట్టింది మీరే.. దీన్ని సంస్కారవంతంగా ముగించాల్సిన బాధ్యత కూడా మీదే' అని హరీశ్ శంకర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

సినిమా నినాదం

## దేవర విజయోత్సవ వేడుక

**సక్సెస్ మీట్ పెట్టలేక పోయామన్న నాగవంశీ**

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఈ ఈవెంట్‌ను భారీగా నిర్వహించాలని అనుకున్నప్పటికీ అనుమతులు లభించలేదని తెలిపారు. సక్సెస్ మీట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరారు. 'దేవర'ని ఈ స్థాయిలో ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించలేకపోవడంతో విజయోత్సవ వేడుకనైనా ఘనంగా చేయాలని ఎన్టీఆర్ ఎంతో భావించారు. మేము ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉన్న కారణంగా మా వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బహిరంగ వేదికలకు అనుమతులు పొందలేకపోయాం. ఈ పరిస్థితి మా నియంత్రణలో లేదు. ఈ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాం. వేదిక అనుమతి కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం. మీ ప్రేమతో ఎన్టీఆర్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నానని పోస్ట్ పెట్టారు. ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే హవా కొనసాగించిన 'దేవర'.. విడుదలయ్యాక కూడా మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది. ఇప్పటివరకు రూ.396 కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం తాజాగా ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ అలరించగా విలన్‌గా సైఫ్ అలీఖాన్ కనిపించిన సంగతి తెలిసిందే.



# కొండా సురేఖ వ్యాఖ్యలపై నిరసనలు

## ఎక్స్ వేదికగా నటీనటుల పోస్టులు










కొండా సురేఖ వ్యాఖ్యలపై ఇప్పటికే కొందరు నటులు స్పందించగా.. తాజాగా మహేశ్‌బాబు, రవితేజ, మంచు మనోజ్, సంయుక్త మేనన్, తేజ సజ్జా ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. మా సినీ కుటుంబానికి చెందిన ప్రముఖులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నన్నెంతో బాధించాయి. ఒక కుమార్తెకు తండ్రిగా.. ఒక భార్యకు భర్తగా.. ఒక తల్లికి కుమారుడిగా ఒక మహిళా మంత్రి మరో మహిళపై చేసిన ఈ ఆమోదయోగ్యం కాని వ్యాఖ్యలు తీవ్రంగా కలచివేశాయి. ఇతరుల మనోభావాలను దెబ్బతీయనంత వరకూ వాక్ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి చౌకబారు, నిరాధారమైన ఆరోపణలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. మన దేశంలో ఉన్న మహిళలతోపాటు సినీ ప్రముఖులను గౌరవమర్యాదలతో చూడాలని మహేశ్‌బాబు పేర్కొన్నారు. రాజకీయ యుద్ధం పేరుతో గౌరవప్రదమైన వారిపై ఓ మహిళా మంత్రి నీచమైన ఆరోపణలు చేయడం నన్ను భయాందోళనకు గురిచేసింది. ఇది అవమానకరమైన చర్య. తమ రాజకీయ శత్రుత్వాల్లోకి అమాయక వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను లాగకూడదు. సామాజిక విలువలు పెంచుతూ రాజకీయ నాయకులు అందరికీ స్ఫూర్తిగా నిలవాలని నటుడు రవితేజ పేర్కొన్నారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ గారు మాట్లాడిన తీరు చాలా బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం సినిమా వారిని టార్గెట్ చేయడం శోచనీయం. రాష్ట్రాలకు ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా మేమున్నామంటూ ముందుకువచ్చే సినిమా వారిని చులకన చేస్తూ మాట్లాడటం చాలా తప్పు. సురేఖ గారు ఇది మొదలెట్టింది మీరే.. దీన్ని సంస్కారవంతంగా ముగించాల్సిన బాధ్యత కూడా మీదే అని దర్శకుడు హరీశ్ శంకర్ అన్నారు. మంత్రి కొండా సురేఖ గారి నుంచి ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు వినడం బాధాకరం. అధికారంలో ఉన్న మహిళగా, ఏ రంగంలోనైనా మహిళలు విజయం సాధించడం ఎంత కష్టంతో కూడుకున్నదో మీరు అర్థం చేసుకోవాలి. రాజకీయ లబ్ధి కోసం సినీతారల వ్యక్తిగత జీవితాలపై స్త్రీ ద్వేషం, తప్పుడు ఆరోపణలు చేయడం ఆమోదయోగ్యం కాదని మంచు మనోజ్ అన్నారు.

ఒక మహిళా మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇబ్బందికరంగా అనిపించిందని సంయుక్త అన్నారు. నటీనటులపై మీకు ఇలాంటి నిస్సారమైన అభిప్రాయం ఉండటం నిజంగా బాధాకరం. నటీనటులుగా.. విరాళాలు, సేవా కార్యక్రమాలు, పన్నులు చెల్లిస్తూ సామాజిక సేవలో మేము ముందంజలో ఉన్నాం. మేము ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసినప్పటికీ ఇతరుల దృష్టి పొందడం కోసం మమ్మల్నే అన్యాయంగా టార్గెట్ చేస్తుంటారు. రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత జీవితాలను హరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. రాజకీయాలకు మా జీవితాలను దూరంగా ఉంచాలని కోరుతున్నానిని తేజ సజ్జా అన్నారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీమతి కొండా సురేఖ ఇలాంటి అసహ్యమైన కామెంట్స్ చేయడం చూసి బాధగా అనిపించింది. నిరాధారమైన వదంతులు, సినీ ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని నటుడు రాజశేఖర్ అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకురాలు ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖుల గురించి బహిరంగ వేదికపై

అవమానకరమైన ఆరోపణలు చేయడం బాధాకరం. దయచేసి మా పరిశ్రమను గౌరవించాలని రాజకీయ నాయకులను అభ్యర్థిస్తున్నానని సందీప్ కిషన్ అన్నారు. రాజకీయాల కోసం సినీ, టీవీ ప్రముఖుల వ్యక్తిగత జీవితంపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. ఈవిషయంపై మేమంతా ఒకే కుటుంబంగా నిరసన తెలియజేస్తున్నాం. క్లిక్స్ కోసం ఇష్టం వచ్చిన థంబ్‌నెయిల్స్ పెట్టి వీడియోలు పోస్ట్ చేయొద్దని అభ్యర్థిస్తున్నా. ఇతరుల వృత్తుల మాదిరిగానే మా వృత్తినీ గౌరవించండని సుమ కనకాల అన్నారు.

## మాటలను అదుపులో పెట్టుకోండి

**సినీ కుటుంబం నుంచి గట్టిగా వాయిస్**



ఆవేశంలో మాట జారుతాం. ఎలాంటి సందర్భంలోనైనా మాట అదుపులో పెట్టుకోవడమే ఉత్తమ వ్యక్తుల అత్యుత్తమ లక్షణం. ఒక ఉన్నత పదవిలో ఉన్నప్పుడు, ఎంత ఒత్తిడిలో ఉన్నా కూడా స్ఫూర్తిదాయకంగా వ్యవహరించే తీరు మన పెద్దల నుంచి మనం నేర్చుకోవాలి. కనీసం ఇప్పటినుంచి అయినా సినీ కుటుంబం తరఫు నుంచి గట్టిగా మన వాయిస్ వినిపించే సమయం వచ్చిందని నా అభిప్రాయం. మనకు కూడా కుటుంబాలున్నాయి. మనం కూడా మనుషులమే. మన మనసులూ బాధపడతాయని బన్నీ వాస్ అన్నారు. కొండా సురేఖ వ్యక్తిగత జీవితాలను రాజకీయాల్లోకి లాగడం దురదృష్టకరం. సినిమా పరిశ్రమను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే మేము అంగీకరించం రాహుల్ విజయ్ అన్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ తాజాగా అగ్ర కథానాయకుడు వెంకటేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సినీ ప్రముఖులు, వారి కుటుంబాలపై చేసిన నిరాధారమైన, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మహిళలను గౌరవించేలా పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నా. మనందరం కలిసి సమాజంలో గౌరవం, మర్యాద పెంపొందించాలని అల్లు అర్జున్ అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741